





తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :59 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం ఆగస్టు 24, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## స్థానిక ఎన్నికల నిర్వహణకు

# ప్రభుత్వం ఓకే..!!

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం

తెలంగాణలో స్థానిక సమరం...

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!

రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు

బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక

42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం




**హైదరాబాద్,ఆగస్ట్23(తెలుగు వెలుగు):**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరపున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది.రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పీఏసీ, టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ సమవేశంలో స్థానిక



సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై చర్చించినట్లు సమాచారం.

## మాదేశ ప్రయోజనాలే

# మాకు ముఖ్యం

### ట్రంప్ ఆంక్షలపై జైశంకర్ రియాక్షన్

మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్

ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు

ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్



2లో.


## రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన

గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని

సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి



2లో.

## 12 మంది సీఎంలపై క్రిమినల్ కేసులు

సీఎం రేవంత్‌రెడ్డిపై 89 కేసులు

స్టాలిన్‌పై 47.. చంద్రబాబుపై 19

ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా వెల్లడించిన ఏడీఆర్



**న్యూఢిల్లీ,ఆగస్ట్23(తెలుగు వెలుగు):**దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల్లో 12 మంది తమపై క్రిమినల్ కేసులున్నాయని ప్రకటించారు. దీనికి సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫామ్స్ (ఏడీఆర్) సంస్థ వెల్లడించింది. తనపై 89 కేసులున్నాయని సీఎం రేవంత్ రెడ్డి **మిగతాది 2లో...**

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

### రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ

**హైదరాబాద్,ఆగస్ట్23(తెలుగు వెలుగు):** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. మిగతాది 2లో...





2లో.

## ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

అబద్దాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి

-తప్పకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా

అబద్దమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

**హైదరాబాద్,ఆగస్ట్23(తెలుగు వెలుగు):**ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమి దేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారు ణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. మిగతాది 2లో...



## తక్షణం యూరియా సరఫరా చేయండి

ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింఘాల్ తో తుమ్మల



2లో.

## 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి

మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ

మల్కాజిగిరి సమస్యలపై చర్చ

**హైదరాబాద్,ఆగస్ట్23(తెలుగు వెలుగు):** బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో మంత్రి పొంగులేటిని కలిశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిగతాది 2లో...



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# తక్షణం యూరియా సరఫరా చేయండి

## ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌తో తుమ్మల

**హైదరాబాద్,ఆగస్ట్23(తెలుగు వెలుగు):** రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ




వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్ఎఫ్సిఎల్ తెలంగాణ సేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొరతపై వారితో చర్చించారు.

# మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

**న్యూఢిల్లీ,ఆగస్ట్23(తెలుగు వెలుగు):** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే



ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

**బెంగళూరు,ఆగస్ట్23(తెలుగు వెలుగు):** ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

# 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథ కం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మా ణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమెంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నా యని చెప్పారు.అలాగే, ఐదు లక్షల రూ.లతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలు గా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినం దుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపో వడంతో ఉఈ సమావేశం ఏర్పాటు- చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించక పోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభు త్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

# రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

**న్యూఢిల్లీ,ఆగస్ట్23(తెలుగు వెలుగు):** భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు.అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు.భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

(మొదటి పేజీ తరువాయి)

ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడిం చారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీటీలో క్రైమ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్పు అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిం దని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

# సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)

అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్-ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ 3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లిం చలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపా డటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టికు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# 12 మంది సీఎంలపై క్రిమినల్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ తనపై 47 కేసులున్నాయని తెలపగా, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు తనపై 19 కేసులున్నాయని ప్రకటించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తనపై 13 కేసులున్నాయని తెలపగా, తనపై 5 కేసులున్నాయని జార?ండ్ సీఎం హేమంత్ సోరేన్ ప్రకటించారు.మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పై 4, హిమాచల్ ప్రదేశ్ సుఖ్వీందర్ సింగ్‌పై 4, కేరళ సీఎం పినరాయి విజయన్‌పై 2, పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌పై ఒక క్రిమినల్ కేసు ఉన్నట్లు ప్రకటించారు. కనీసం 10 మంది సీఎంలు తమపై హత్యాయత్నం, కిడ్నాపింగ్, లంచాలకు సంబంధించిన అత్యంత తీవ్రమైన నేరారోపణలు ఉన్నట్లు ప్రకటించారు. కనీసం ఐదేళ్ల శిక్షపడే కేసుల్లో అరెస్టై 30 రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజు ప్రధానినైనా, ముఖ్యమంత్రినైనా, మంత్రులనైనా పదవుల్లోంచి తొలగించే బిల్లును కేంద్రం తీసుకొచ్చిన నేపథ్య ంలో ఈ కేసుల వివరాలు బయటకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల సందర్భంగా ఆయా ముఖ్యమంత్రులు ప్రకటించిన అఫిడవిట్‌ల ఆధారంగా ఏడీఆర్ ఈ వివరాలు సేకరించింది.

## పట్టణంలోఆరో వార్డు కశెట్టి గణేష్ మంటప నిర్మానానికి తాజా మాజీ కౌన్సిలర్ గుండు రవి



**సదాశివపేట ఆగస్టు 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణంలోఆరో వార్డు కశెట్టి టౌన్ షిప్ లో గణేష్ మంటపనిర్మానానికి కాలనీవాసుల కోరిక మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ గుండు రవి మాట్లాడుతూ గణేష్ మండప నిర్మాణానికి నన్ను పిలవడం ఎంతో సంతోషం అన్నాడు ఆ గణనాథుడు అందరిని చల్లంగా చూడాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని అన్నారు కాలనీ పెద్దలు స్వామి రెడ్డి భూపాల్ గౌడ్ చంద్రశేఖర్ స్వామి శివ విట్టల్ గోపాల్ సంగమేశ్వర్ గణేష్ కాలనీవాసులు తదితరులుపాల్గొన్నారు

## ఆఫీస్ శుభ్ర పర్చుకుని గ్రామ శుభ్రతకు చర్యలు



**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి, పెదపూడి)** : ఇల్లును చూడు ఇల్లాలిని చూడు అనే నానుడి చందంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి తమ సిబ్బందితో కలిసి ముందుగా తమ కార్యాలయంలో శుభ్రం చేసుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు.శనివారం తమ కార్యాలయంలోని కుర్చీలు, టేబుల్స్, ఇతర సామాగ్రి క్లీన్ చేయడం జరిగింది. అనంతరం మండలంలోని కార్యదర్శులు అందరితో కలిసి నీళ్ల నిలిచిపోయిన చోట ఆయిల్ బాల్స్ విసరడం, డ్రైనేజీల్లో నీరు ఆగిపోయిన చోట క్లీన్ చేయించడం, బ్లీచింగ్, ముగ్గు చల్లుటు, వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన సీనియర్ పాతికేయులు విద్యావ్యక్తిని పరామర్శించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కూకట్‌పల్లి రాందేవ్ రావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పి ఎ సి చైర్మన్ పరికపూడి గాంధీ హాస్పిటల్ కి వెళ్లి విద్యా వెంకట్ ని పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సదుపాయాలను వినియోగించి, మెరుగైన వైద్యం అందించి వెంకట్ త్వరగా కోలుకునే విధంగా చూడాలని వైద్యులను కోరారు. ప్రమాదం జరిగిన తీరు చికిత్స విధానం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రాందేవరావు ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబ్, నాయకులు పురెందర్ రెడ్డి, ఆనంద్ ,పాత్రికేయ మిత్రులు రాహుల్, హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత: ఎమ్మెల్యే “నల్లమిల్లి”




**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆపత్కాల ంలో పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శనివారం అనపర్తి మండలం రామవరంలో 33 ముందు పేషెంట్లకు రూ.23 లక్షల 24 వేలు విలువ కలిగిన చెక్కులు ఎమ్మెల్యే నల్లమిల్లి అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు రావాడ నాగు, తేనెల శ్రీను, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, ఓగిరెడ్డి రాధ, కర్రి వెంకటరామారెడ్డి తదితరులు ఉన్నారు.

## సంపద సృష్టించడం,ఆదాయం పెంచడం మాకే తెలుసు: సిఎం చంద్రబాబు

**అమరావతి మునిగిపోయిందని వైసిపి దుష్ప్రచారం: చంద్రబాబు నాయుడు**

**సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి**



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, పెద్దాపురం):** స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచన విధానంలో మార్పులు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అంటువ్యాధులు ప్రబలాడానికి ప్రధాన కారణం చెత్త,అపరిశుభ్రత అని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. సంక్షేమం,అభివృద్ధి రెండు అమలు చేస్తున్నామని ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని నా కోరిక అని సిఎం చెప్పారు. ఈ ప్రపంచంలో ఏదీ వృధా కాదని చెత్త నుండి సంపద సృష్టించవచ్చుని ఈ వేస్ట్ ను రీసైక్లింగ్ పంపే ఆలోచన చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. సంపద సృష్టించడం, ఆదాయం పెంచడం మాకు తెలుసని అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదని అన్నారు. నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదని అన్నారని చేసి చూపించు సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని గర్వంగా సిఎం చెప్పారు. ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇస్తున్నాం,పి 4 ద్వారా పేద ప్రజల ఆదుకుంటున్నాం, పేతలపై పన్ను భారం తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. అమరావతి మునిగిపోయిందని వైయస్సార్సీపి దుష్ప్రచారం చేస్తుందని అమరావతికి నిధులు ఇవ్వొద్దని లేఖలు రాశారని సిఎం విమర్శించారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతి తీర్చిదిద్దుతామని అమరావతి, విశాఖ, తిరుపతి మహానగరాలు గా మారుస్తామని సీఎం చెప్పారు. మనది విజన్ రాజకీయం వైసిపి వాళ్లది క్రిమినల్ రాజకీయమంటూ సిఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు.కాగా పెద్దాపురం పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబు ను హెలిప్యాడ్ వద్ద అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీ డంప్ యార్డ్ ఆధునీకరించేందుకు 18 కోట్ల రూపాయల హెచ్ఎండిఏ నిధులు

**హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫ్ రాజ్ అహ్మద్ సహకారం తో 18 కోట్లు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపిన టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**సంగారెడ్డి ఆగస్టు 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి మున్సిపాలిటీ డంప్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సమీక్ష సమావేశంసంగారెడ్డి మున్సిపాలిటీకి డంప్ యార్డ్ సమస్య పై కలెక్టర్,జాయింట్ కలెక్టర్ లతో సమీక్ష సమావేశంలో చర్చించిన జగ్గారెడ్డిచెత్త ను సెగ్రిగెట్ చేయడానికి ఉన్న టెక్నాలజీ, డీపీఆర్ సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారుల ను ఆదేశించిన కలెక్టర్ చెత్త ను శుద్ధి చేయటానికి హెవీ మిషనరీ అవసరం పడుతుందని జగ్గారెడ్డి కి వివరించిన అధికారులుడంప్ యార్డ్ లో ఎప్పటికప్పుడు చెత్తను శుద్ధి చేసే అత్యాధునిక టెక్నాలజీ వినియోగించాలని , అందుకోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న, ఇతర మున్సిపాలిటీ ల్లో అమలవుతున్న పద్ధతులను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫ్ రాజ్ అహ్మద్ సహకారం తో డంప్ యార్డ్ ను ఆధునీకరించేందుకు 18 కోట్లు నిధులు మంజూరు చేయిస్తానని అధికారుల కు తెలిపిన జగ్గారెడ్డిడంప్ యార్డ్ నిర్వహణ, చెత్తను శుద్దికరించడానికి అవసరమైన నిధులను తెచ్చేందుకు తాను కృషి చేస్తానని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారుల ను కోరిన జగ్గారెడ్డి

## సదాశివపేట మున్సిపల్ కమిషనర్ టి శివాజీకి ఘనంగా సన్మానించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

**సదాశివపేట ఆగస్టు 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణంలో సదాశిపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన టి శివాజీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అదేవిధంగా గతంలో మున్సిపల్ కమిషనర్లుగా పనిచేసిన వాళ్ళు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో యొక్క బాధ్యతలు నెరవేర్చడంలో ఎంతోబాధ్యతగావ్యవహరించడం ఆనందదాయకంగా ఉండేనని కొనియాడుతూ ఈ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవ చేసుకోవడమే , పట్టణ అభివృద్ధి కోరడమే కాంగ్రెస్ పార్టీ నాయకుల లక్ష్యమని తెలియజేశారు.



## ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది కలిసి చేసే ఆస్థి సంబంధిత నేరాలను గ్యాంగ్ కేసులుగా గుర్తింపు..

- **గత 10 సంవత్సరాలుగా గ్యాంగ్ నేరాలను గుర్తించి, అట్టి వ్యక్తులపై గ్యాంగ్ కేసులు నమోదు చేయండి..**
- **అధికారులకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశాలు ..**



**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ఈ గ్యాంగ్ కేసులు నమోదు చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం అలవాటు పడిన నేరస్తులు, ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కలిసి గ్యాంగ్ గా ఏర్పడి, వివిధ రకాల ఆస్థి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నారని, వీరి నుండి సమాజాన్ని రక్షించాలని, భవిష్యత్తులో తిరిగి ఇలాంటి నేరాలు చేయకుండా నివారించడమే ఈ గ్యాంగ్ కేసుల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. నూతన చట్టాలను అనుసరిస్తూ.., తెలంగాణ రాష్ట్ర గౌరవ డి.జి.పి జితేందర్ ఐపిఎస్ ఆదేశానుసారం, గడిచిన 10 సంవత్సరాలలో ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కనీసం రెండు నేరాలలో పాల్గొన్నట్లయితే వారిపై గ్యాంగ్ కేసులను నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించడం జరిగింది. ఈ గ్యాంగ్ కేసులు నాన్ బెయిలబుల్, న్యాయస్థానం ముందు నిందితులకు 7 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా కూడా విధించడం జరుగుతుందన్నారు.

## సంగారెడ్డి డిపో నుంచి దైవదర్శన విహారాయాత్ర టూర్ ప్యాకేజీలు

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి పట్టణ పరిసర ప్రాంతంలోని ప్రజలు పుణ్యక్షేత్రం, విహారాయాత్రల కోసం టూర్ ప్యాకేజీ లు తీసుకొచ్చినట్లు సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తేది 30-08-25. సంగారెడ్డి నుండి సూపర్ లగ్జరీ సర్వీస్ రాత్రి 08:00 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 06:00 గంటలకు మహారాష్ట్ర లోని నాందేడ్ జిల్లా లోని మహెూరాగడ్ లోని రేణుకామాత ఏకవీర శక్తి పీఠం దేవాలయం దర్శించుకొని ఆ తర్వాత ఆదిలాబాద్ జిల్లా లోని పోచార్ వాటర్ ఫాల్స్ ను సందర్శించి తిరిగి రాత్రి 10:00 సంగారెడ్డి కి చేరుకుంటదని, అమ్మవారి టెంపుల్ వాటర్ ఫాల్స్ఒకేరోజుదర్శించుకునేందుకు సూపర్ లగ్జరీ సర్వీస్ లో కేవలం పెద్దలకు 1500 పిల్లలకు 1000 రూపాయలు మాత్రమే అని తెలిపారు.రెండవ విహారాయాత్ర టూర్ ప్యాకేజీ తేది 31-08-25 ఆదివారం సంగారెడ్డి నుండి డీలక్స్ బస్సు ఉదయం 05:00 గంటలకు బయలుదేరి నాగర్జునసాగర్ డ్యాం సందర్శన అనంతరం, వైజాగ్ కాలనీ బ్యాక్ వాటర్లో బోటింగ్ ను సందర్శించి తిరిగి రాత్రి 10: 00 సంగారెడ్డి కిచేరుకుంటదని, ఈ విహారాయాత్ర టూర్ ప్యాకేజీ నాగర్జునసాగర్, వైజాగ్ కాలనీ ను సందర్శించెందుకై డీలక్స్ బస్సు ప్యాకేజీ ఒక్కరోజు గాను పెద్దలకు 1000/- పిల్లలకు 700 /- చెల్లించాలని సూచించారు. ఇట్టి సదవకాశం ను సంగారెడ్డి పరిసర ప్రాంతంలోని ప్రయాణికులు వినియోగించుకోని పైన తెలుపబడిన దేవాలయ, విహారాయాత్రలను దర్శించుకోవాలని కోరారు మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ 9959226267, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ 9398690602, %ు×%-3 7382831275, సంప్రదించాలని కోరారు.డిపోమేనేజర్ సంగారెడ్డి డిపో.

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి: పట్లోళ్ల నాగిరెడ్డి




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ళ నాగిరెడ్డి, అర్బన్ బయోడైవర్సిటీ కార్యనిర్వహణాధికారి విజయ రాణితో కలిసి భరత్ నగర్ కాలనీ శ్రీ హరి హర క్షేత్రంలో శనివారం మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం కారణంగా వాతావరణ సమతుల్యత లోపించి ప్రజా ఆరోగ్యమే కాకుండా అనేక రకాలైన జీవజాతుల మనుగడ ప్రమాదంలో పడిందని అన్నారు. ప్రతి ఒక్క పౌరుడు కూడా మొక్కల నాటడం వాటిని పరిరక్షించడం ద్వారా కాలుష్య నియంత్రణ జరిగి మంచి పర్యావరణం ఏర్పడుతుంది అన్నారు. ప్రతిఒక్కరు కూడా మొక్కలు నాటడం ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా సంతోష్ కుమార్, నరేష్, శ్రీను ,అనీల్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి...

**వివేకానంద నగర్ లో ఏరువాక పాన్ షాప్‌ను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...**






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఉద్యోగులపై ఆధారపడకుండా ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి పై దృష్టి సారించాల నీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ కాలనీలో మిత్రుడు రిజ్వాన్ ఏర్పాటుచేసిన ఏరువాక పాన్ మహల్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ ఒకరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని వ్యాపారం చేస్తూ జీవనోపాధిని సాగించడం సమాజానికి ఆదర్శప్రాయమని అభినందించారు.అలాగే కష్టపడి పనిచేసి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని, రిజ్వాన్ మరింత విజయవంతంగా ఎదగాలని వడ్డేపల్లి ఆశీర్వదించారు.

# బ్రహ్మకుమారీస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి వివేకానంద నగర్, సుభాష్ భవన్ ప్రాంగణంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అనేకమంది ప్రాణాలు కాపాడబడతాయని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వల్ల రక్త దాత ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని, శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి పెరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సోదరీమణులు, వివేకానంద నగర్ కాలనీ నివాసులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు,రామ్ దేవ్ రావు వైద్య బృందం, పలువురు స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్‌లోని చాలిస్ కమాన్ వద్ద అధికారులు తక్షణమే డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి: ఎర్రబెల్లి సతీష్ రావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని చాలీస్ మఖాన్ లో గత కొన్ని నెలలుగా డ్రైనేజ్ నీళ్లు పొంగుతూ రోడ్ల మీద ప్రవాహిస్తు స్థానికుల ఇళ్లలోకి కూడా పోవడంతో స్టానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి తక్షణమే సంబందిత అధికారులు సమస్యను పరిష్కరించి మరలా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రీతి, ఫజల్, ఫరీదా బేగం, లక్ష్మి, రాములు గౌడ్, జగదీష్, మాధవరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకోండి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లి తెలుసుకోవాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గ కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విసుగెత్తిపోయారని ఏ సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని కరెంటు, డ్రైనేజ్ ,రోడ్లు ,మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లోకి వెళ్లి పాదయాత్రల ద్వారా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ప్రజలు సతమతమైపోతున్నారని గత పది ఏళ్లలో కెసిఆర్ ప్రభుత్వంలో ఎంతో ఆనందంగా హాయిగా జీవించేవారని నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని అందరూ కూడా బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి వచ్చిందని కనీసం శాంతి భద్రతలు కూడా పట్టించుకునే స్థితికి నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ,మహేశ్వరి శ్రీహరి ,పగుడాల శిరీష బాబురావు , మాజీ కార్పొరేటర్లు, తూము శ్రవణ్ కుమార్ ,పగడాల బాబురావు మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ నాని



**ఆందోల్ జోగిపేట ఆగస్టు 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో శనివారం నాడు మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజ్ నాని ఆధ్వర్యములో ఇంటింటికీ తిరిగిగులాబీ,ఉసిరి,మామిడి, దానిమ్మ వంటి పండ్ల మరియు పూల మొక్కలు పంపిణీ చేశారు. వార్డులో డెంగ్యూ,మలేరియా,టైఫైడ్ వంటి విష జ్వరాలు సోకకుండా (డ్రై డే) వార్డులో నిల్వ ఉన్న మురికి నీళ్లను తొలగించి వార్డు ప్రజలకు శుభ్రత,పరిశుభ్రత పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజ్ నాని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలి చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడములో తనవంతుగా చెట్లను పెంచి ప్రకృతి కాపాడాలి అన్నారు. ఈ కార్యక్రమములో దశరథ్, ప్రభు, పాపయ్య, రమేష్, అరుణ్, సతీష్ వార్డు అధికారి గోపాల్, అంబికా,శశికళ, ఆశ వర్కర్ మణెమ్మ వార్డు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు

# విద్యార్థులారా మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంటుంది.

● భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు.








**సదాశివపేట ఆగస్టు 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** భవిత కళాశాల ఫ్రెషర్స్ పార్టీ సదాశివపేటలోని ఓ ఫంక్షన్ హాల్లోకార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఈ రెండు సంవత్సరాలు చాలా కీలకమని, విద్యార్థుల భవిష్యత్తులో మంచి మార్గం అయినా చెడు మార్గమైన ఈ రెండు సంవత్సరాలోనే వారి యొక్క భవిష్యత్తు తెలిపోతుందన్నారు. కాబట్టి విద్యార్థులు ఈ రెండు సంవత్సరాలు కష్టపడి చదివినట్లయితే మిగతా పై చదువులలో మీరే స్వతహాగా కష్టపడి చదువుతారన్నారు, భవిష్యత్తు గూర్చి కూడా మీకు ఆలోచన కలుగుతుందన్నారు. కాబట్టి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు చక్కటి పేరు తీసుకొచ్చినట్లయితే మీరు కూడా భవిష్యత్తులో పై స్థాయి ఉద్యోగాలలోస్థిరపడతారన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థుల్ని విద్యార్థులకు శాలువా వేసి సన్మానించి జ్ఞాపికను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ స్థలం శివబాగ్ కాలనీకే చెందుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు



**అమీర్పేట్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) ఆగస్టు 25** పార్క్ స్థలం శివబాగ్ కాలనీకే చెందుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. తమ కాలనీలోని పార్క్ స్థలాన్ని దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కాలనీ ప్రతినిధులు శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి పిర్యాదు చేశారు. స్పందించిన ఆయన శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి శివబాగ్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీకి చెందిన పార్క్ స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని, అవసరమైతే కాలనీ వాసులతో కలిసి ఆందోళన చేపట్టడానికి సిద్ధం అన్నారు. కాలనీ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఆలోచనతో పార్క్ ను పచ్చదనంతో అభివృద్ధి చేయడం జరిగిందని, ఓపెన్ జిమ్ ను సైతం ఏర్పాటు చేసినట్లు వివరించారు. కాలనీలో అనేక అభివృద్ధి పనులు కూడా మంజూరు చేయించి న విషయాన్ని గుర్తు చేశారు. ఈ స్థలాన్ని ఆక్రమించాలనే దురుద్దేశంతో కొందరు ప్రయత్నిస్తున్నారని, అధికారులు దానిని అడ్డుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో 2011 లోనే కోర్ట్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఆదేశాల పత్రాలను కాలనీవాసులు ఎమ్మెల్యే, అధికారులకు అందజేశారు. ఈ విషయంలో జిహెచ్ఎంసి అధికారులు, స్టాండింగ్ కమిటీ చొరవ చూపాలని అన్నారు. కాలనీలో పెండింగ్ లో ఉన్న పనులను కూడా త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, డిసి జయంత్, డి ఈ వాసుదేవరెడ్డి, వాటర్ వర్క్స్ జిఎం ప్రభాకర్, హార్టికల్చర్ అధికారి జ్యోత్స్న, అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, శివబాగ్ కాలనీ ప్రతినిధులు రాజు, సంజీవరావు, జట్నాని, రాం నివాస్ బన్సాల్, సుబ్బయ్య, అనిల్ చౌదరి, వి ఆర్ ఎస్ నాయకులు తదితరు లు ఉన్నారు.

# 2025 - 26 ఖరీఫ్ వడ్ల కొనుగోలు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

## - 2024 - 25 సీజన్ ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీలు త్వరగా పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** జిల్లాలో ఖరీఫ్ వడ్ల కొనుగోలు సాఫీగా జరగడం కోసం సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ ,పీడీ డి ఆర్ డి ఓ ,సహకార శాఖ ,జిల్లా మార్కెటింగ్ శాఖ, రెవిన్యూ, వ్యవసాయశాఖ , రైసమిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు , కార్యదర్శి ,పలు విభాగాల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ... రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను సమీప గ్రామాలకు దగ్గరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా సహకార శాఖ , పీడీ డి ఆర్ డి ఓ లను కొనుగోలు కేంద్రాల జాబితా వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులు తమ వడ్లను సులభంగా అమ్ముకునేలా సదుపాయాలు కల్పించాలని, తూకం యంత్రాలు, గోడౌన్లు, తాత్కాలిక నిల్వ సదుపాయాలు వంటి మౌలిక వసతులు కూడా సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను సమీప గ్రామాలకు దగ్గరగా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి మండలంలోని పంట సాగు పరిస్థితులు, పంటల వృద్ధి దశలు, అంచనా దిగుబడులపై స్పష్టమైన నివేదికను తయారు చేయాలని సూచించారు. ఈ సంవత్సరం 2025 సెప్టెంబర్ 12వ తేదీ లోపు కస్టమ్ మిల్లింగ్ రైస్ మొత్తం పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇంకా మిగిలిన సిఎంఆర్ డెలివరీ వెంటనే పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించాల్సిందేనని, ఆలస్యం చేయరాదని ఆదేశించారు .పౌర సరఫరాలశాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , పౌరసరఫరాలశాఖ అధికారిణి బాలసరోజ , పి డి డి ఆర్ డి ఓ జ్యోతి , జిల్లా వ్యవసాయశాఖ నుండి శ్రీదేవి జిల్లా మార్కెటింగ్ అధికారి, డిప్యూటీ తహసీల్దార్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి, సంబంధిత శాఖల అధికారులు,పాల్గొన్నారు.

# బర్దిపూర్‌లో శ్రావణమాసం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్





**జహీరాబాద్ ఆగస్టు 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** నియోజకవర్గం జరా సంఘం మండలం లోని బర్దిపూర్ ఆశ్రమం లో శ్రావణమాసం ముగింపు శని అమావాస్యను పురస్కరించుకొని బరిదిపూర్ ఆలయంలో వెలసిన శనేశ్వరుని దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే శ్రీశ్రీ అవధూత గిరి మహారాజు మరియు శ్రీశ్రీ సిద్దేశ్వర స్వామి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ రాయి కోటి నరసింహులు, శివరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# షాదీముబారక్ క్రింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ



**సనత్ నగర్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) ఆగస్టు 23** పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెండ్లి అంటే ఆర్థికంగా ఎంతో భారంతో కూడుకున్న విషయమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాలా నగర్ మండల పరిధిలోని 15 మంది లబ్ధిదారులకు షాదీముబారక్ క్రింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కొంత చేయూత అందించడం ద్వారా అండగా నిలవాలనే ఆలోచన తోనే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆడబిడ్డ పెండ్లికి ఆర్ధిక సహాయం అందించే కార్యక్రమం ప్రారంభించినట్లు వివరించారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ క్రింద ఒక్కో లబ్ధిదారుకు ఒక లక్ష 116 రూపాయలు అందిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇదే కాకుండా శుభకార్యాల నిర్వహణకు ప్రయివేట్ ఫంక్షన్ హాల్స్ కు లక్షల రూపాయలు చెల్లించాల్సి వస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని నామమాత్రపు అద్దెతో మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్స్ ను అందుబాటులో కి తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు లబ్ది కలిగే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సనత్ నగర్, బేగంపేట కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి, టి. మహేశ్వరి, బాలానగర్ తహసీల్దార్ కార్యాలయ ఆర్ ఐ నాగమణి, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు శ్రీహరి, ఖలీల్, శేఖర్, నాగులు, ఆరీఫ్, నోమాన్, జమీర్ ఉన్నారు.

# అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన నేతలు

శ్రావణ మాసం చివరి రోజు అమావాస్య పురస్కరించుకుని షాద్ నగర్ పట్టణంలో శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అన్న దానం కార్యక్రమానికి హాజరై దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నేతలు పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బసవేశ్వర్ ఆలయ కమిటీ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్,ఆలయ అర్చకులు రవిశర్మ ,షఫీద్దీన్ సురేష్ నవీన్ జంగరాజ్ లక్ష్మీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ఆదివారం, 24 ఆగస్టు 2025



# కూకట్పల్లిలోని మూసాపేటలో యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమాను వీక్షించిన ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్..




తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి: కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని మూసాపేట్ లోని ఏసియన్ లక్ష్మి కళ థియేటర్లో లో నారాయణ మూర్తి నిర్మించి దర్శకత్వం వహించిన యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమాను ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్ శనివారం సాయంత్రం వీక్షించారు. ఈ సందర్భంగా చిత్రం గురించి ఆయన మాట్లడుతు యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమాతోపేపర్ లీకుల వల్ల విద్యార్థి, నిరుద్యోగులకు జరిగే నష్టాలు, నాణ్యత లేని విద్య వల్ల యువత ఎదుర్కొనే ఇబ్బందులను యూనివర్సిటీ పేపర్ లీకు సినిమాలో నారాయణమూర్తి అద్భుతంగా చూపించారని కొనియాడారు. ఇలాంటి చిత్రాలు ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు యువతలో మార్పు రావడానికి దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, జిట్టా సునీల్ కుమార్ యాదవ్, విద్యార్థి విభాగం నాయకులు అభిజీత్ యాదవ్ , రాహుల్ సింగ్, మహేందర్, శ్రీకాంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడా కరెంట్ కష్టాలు ఉండొద్దు ..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కొందుర్గులో కరెంట్ సామాగ్రి గోడౌన్ పరిశీలన**

**నూతన ట్రాన్స్ ఫారంను ప్రారంభించిన ఎమ్మెల్యే**



షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా కరెంటు సమస్యలు కష్టాలు ఉండకూడదని దీనికి సంబంధించిన పూర్తి సామాగ్రి అందుబాటులో ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం



నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ డిఈ శ్యాంసుందర్ రెడ్డి, ఎడి సత్యనారాయణ, ఏఈ రవికుమార్, విద్యుత్ కాంట్రాక్టర్ సంగేమ్ మధుసూదన్ రెడ్డిలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని విద్యుత్ గోడౌన్ ను పరిశీలించారు. ప్రజలకు అవసరమైన సామాగ్రితో పాటు రైతులకు అవసరమయ్యే ట్రాన్స్ఫార్మర్లు ఇతర వనరులు అందుబాటులో పెద్ద ఎత్తున ఉన్నాయని దరఖాస్తులు వచ్చిన 15 రోజుల్లో సమస్య పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. కరెంటు కష్టాలు ఎక్కడ తలెత్తకుండా విద్యుత్ సిబ్బంది నిరంతరం సమీక్షలు నిర్వహించుకుని పరిశీలన జరుపుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆర్థికంగా ప్రభుత్వానికి ఎంత ఖర్చు అయినా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సామాగ్రి సమకూర్చే బాధ్యత తనదని శంకర్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందజేయాలని ఎవరికీ ఏ అవసరం ఉన్న వెంటనే తీర్చే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందిని, కాంట్రాక్టర్ మధుసూదన్ రెడ్డి తదితరులను ఎమ్మెల్యే అభినందించారు..

# శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



కేశంపేట్ మండలం సంతాపూర్ గ్రామం అటవీ ప్రాంతంలోగల శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు గ్రామస్థులు నిర్వహించడం జరిగింది. ఈయొక్క ఉత్సవాల్లో పూజ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. స్వామీ వారి ఆశీస్సులు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ఈయొక్క కార్యక్రమం లో సంతాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు పసుల నర్సింహా యాదవ్, కరెడ్ల నరేందర్ రెడ్డి, అమ్రేష్, చౌడం శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, విజయ్, శివ కుమార్, నందు, శేఖర్ రెడ్డి, కారింగుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు..

# జాతరెళ్ళిపోదాం.. జాతర కానిద్దాం

**● శ్రీ పానకాల నరసింహ స్వామికి "శంకరుడి" పూజలు ● లక్ష్మి నరసింహ స్వామినీ దర్శించుకున్న ఎమ్మెల్యే శంకర్..**

**● దేవాలయంలో ప్రత్యేక పూజలు ● జాతరలో జిలేబి తినుబండారాల కొనుగోలు ● జానపదుల జీవన విధానానికి, ధార్మిక జీవనానికి అద్దం పట్టే జాతరలు ● జాతరను ఉద్దేశించి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





జాతరలన్ని జానపదుల జీవన విధానానికి, విశ్వాసాలకు, ధార్మిక జీవనానికి అద్దం పడుతాయి. తెలంగాణలోని పల్లెపల్లెలో జాతరలు జరుగుతుంటాయ. వాటిలో కొన్ని మాత్రమే ప్రముఖంగా కనిపిస్తాయనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలోని కేశంపేట మండలం సంతాపూర్ అడవి ప్రాంతంలో ఉన్న శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో ఉత్సవాల సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. కేశంపేట మాజీ జెడ్పిటిసి తండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప, మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం, మాజీ అధ్యక్షుడు సురేష్ రెడ్డి, యువనేత పల్లె ఆనంద్, మాజీ సర్పంచ్ అంజయ్య తదితరులతో కలిసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని జాతర సందర్భంగా దర్శించుకున్నారు. జాతర ప్రాముఖ్యతను తెలుసుకొని భక్తులతో మమేకమై వారితో కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యే శంకర్ ను విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ త్వరలోనే శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో విద్యుత్ కాంతులు వీరజిమ్మేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. భక్తులు ఎంతో శ్రద్ధతో ఈ అడవిలో పానకాల నరసింహ స్వామిని దర్శించుకుని ఎంతో పుణ్యాన్ని పొందుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాలలో తిను బండారాల వ్యాపారుల వద్దకు వెళ్లి వ్యాపారం ఎలా సాగుతుందని అడిగి తెలుసుకున్నారు. జాతర అంటే జిలేబిలు ఇతర తినుబండారాలు ఎంతో ప్రత్యేకతగా అనిపిస్తాయని ఎమ్మెల్యే వారితో చర్చించారు. ఎమ్మెల్యే శంకర్ తన సొంత డబ్బులతో జిలేబి తదితర తిరుబండలను కొని కార్యకర్తలకు భక్తులకు అభిమానులకు పంచారు. జిలేబి కొనుగోలు చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అందరికీ తృప్తిగా పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి విశాల శ్రవణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరశం, జగదీశ్వరప్ప, సురేష్ రెడ్డి, పల్లె ఆనంద్ కుమార్, అంజయ్య, రాములు, గిరి యాదవ్లు పాల్గొన్నారు


# తండ్రి జ్ఞాపకం.. తనయుడి ఔదార్యం..

**ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి రూ.5 లక్షల సాయం**

**ఉపాధ్యాయుడు దివంగత కుంచెం శ్రీశైలం పేరిట ఆయన కుమారుడు విజయ్ కుమార్ విరాళం..**

**ఎమ్మెల్యే చేతికి చెక్కు అందజేత..**

**అభినందించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



అక్షరధాతగా, ఉపాధ్యాయుడిగా దశాబ్దాల పాటు సేవలు అందించిన తన తండ్రి జ్ఞాపకార్థం తనయుడు విద్యాసంస్థకు భారీ విరాళాన్ని ఇచ్చి తన ఔదార్యాన్ని చాటాడు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు చెందిన షాద్ నగర్ వాసి విజయ్ కుమార్ తన తండ్రి దివంగత కుంచెం శ్రీశైలం పేరిట షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ.5 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. విజయ్ కుమార్ తండ్రి తనకు గురువు లాంటి వారని, అతని తల్లితండ్రులను సొంత కొడుకులా చూసుకునేదని తెలిపారు. అతని సోదరుడు తనతో పాటు చదువుకున్నాడని, వారి కుటుంబంతో తనకు ఎంతో అనుబంధం ఉందని వెల్లడించారు. ఈరోజు కళాశాల కోసం సాయం చేసేందుకు ముందుకు రావడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మాజీ జెడ్పిటిసి దామోదర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## వర్షానికి చెదిరిపోయిన రహదారి..

# రాకపోకలకు అడ్డంకి

**గుంతల మయంగా మారిన ... చేన్నారెడ్డి గూడ - చెగిరెడ్డి ఘనపూర్ రహదారి**

**తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్**



చౌదర్ గూడా మండలం చేన్నారెడ్డి గూడ నుంచి చెగిరెడ్డి ఘనపూర్ వెళ్లే ప్రధాన రహదారి, మరొకచోట జాకారం నుంచి గుంజలపాడు రహదారి కూడా వర్ష ప్రభావానికి తీవ్రంగా దెబ్బతింది. గడిచిన పది రోజులుగా ఈ రహదారి గుండా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బస్సులు ఆగిపోవడంతో విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడంలో ఇబ్బందులు పడుతున్నారు. క్షేత్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు గుంతల కారణంగా బస్సులు నిలిపి వేయబడ్డాయని స్పష్టం చేస్తున్నారు . వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోతే మా ఉద్యమాన్ని విస్తృత పరుస్తామని హెచ్చరించారు. ఇక బస్ డ్రైవర్లు, కండక్టర్లు మాట్లాడుతూ... రోడ్డుపై తీవ్రస్థాయిలో గుంతలు ఏర్పడటంతో వాహనాలు నడపడం ప్రమాదకరంగా మారింది. అందుకే అధికారులు రాకపోకలు నిలిపివేయమని ఆదేశించారు. రోడ్డు సరిగా మరమ్మతులు చేస్తే మళ్లీ బస్సు సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ....ప్రతిరోజూ పల్లెలో నుంచి బయటకు వెళ్లడానికి రహదారి లేక మాకు పాదయాత్ర తప్పడం లేదు. అనారోగ్య సమస్యలు వచ్చినా, అత్యవసర సమయంలోనూ ఇక్కడి నుంచి బయటికెళ్లడం కష్టతరమైందని వాపోయారు. ఈ సమస్యపై స్థానిక నేతలు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి గొబ్రియ నాయక్, ఘనపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు బిఆర్ఎస్ పార్టీ చింతకుంట తండా అధ్యక్షులు మాన్యా నాయక్, చందు నాయక్, స్థానిక నాయకులు,కుమార్ నాయక్ శ్రీను ప్రవీణ్ శ్రీను స్పందిస్తూ... రోడ్డు పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే మరమ్మత్తులు చేపట్టి రవాణా సౌకర్యాలు సజావుగా కొనసాగేలా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మత్తులు తక్షణమే చేయకపోతే ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ విద్యార్థులతో గ్రామస్తులతో ఆందోళన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు..

# బిజెపి నాయకుల చాయ్ పే చర్చ

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పని చేయండి**

కేశంపేట మండలం భారతీయ జనతా పార్టీ నాయకులతో చెయ్ పై చర్చ కార్యక్రమంలో కేశంపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఎంపీటీసీలు, జడ్పిటిసి కచ్చితంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలిచే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. వారికి అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తితో, నమ్మకం కోల్పోయి భారతీయ జనతా పార్టీ వైపు ఉన్న విషయం అర్థం చేసుకొని ప్రజలతో మమేకమై ఉంటే ఈసారి కచ్చితంగా అన్ని ఎంపిటిసి జడ్పిటిసిలు బిజెపి అభ్యర్థులు గెలిచే అవకాశం ఉందని మండల నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసీ మోర్చా ఉపాధ్యక్షులు పసుల నరసింహ యాదవ్ గారు మండల కన్వీనర్ కంచుకోట మహేష్ గారు మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి గారు మండల ఉపాధ్యక్షులు చౌడం శ్రీనివాస్ గారు యువ మోర్చా అధికార ప్రతినిధి మల్తుంకర్ శివాజీ గారు నిర్దవెళ్లి శక్తి కేంద్రం ఇంచార్జి ఆకుల గోపాల్ గారు సీనియర్ నాయకులు దాసరి యాదయ్య గారు నాయకులు వేణు, మహేష్, పాల్గొన్నారు..



# బీసీల రిజర్వేషన్ల కోసం ఆర్.కృష్ణయ్య దీక్ష - షాద్‌నగర్ బీసీ సేన మద్దతు

### షాద్ నగర్ బీసీ సేన కార్యాలయంలో సమావేశం


### సత్యాగ్రహ దీక్షకు పెద్ద ఎత్తున తరలి రావాలని జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ్య పిలుపు





హైదరాబాద్‌లో ఈ నెల 25న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నిరాహార దీక్ష చేపట్టనున్నారు. ఈ దీక్షను విజయవంతం చేయాలనే సంకల్పంతో షాద్‌నగర్ బీసీ సేన కార్యాలయం చటాన్‌పల్లిలో జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ్య హాజరై, బీసీల ఐక్యతను మరింత బలపరచాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆయన మాట్లాడుతూ %-% "ఆర్.కృష్ణయ్య గారు ఎన్నో దశాబ్దాలుగా బీసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ఆయన ఉద్యమాల ఫలితంగానే విద్యార్థులకు హాస్టల్ వసతులు వంటి అనేక ప్రయోజనాలు అందాయి. ఇప్పుడు మన అందరం ఆయనకు అండగా నిలిచి, రిజర్వేషన్ల సాధనకు పెద్ద ఎత్తున సత్యాగ్రహ దీక్షలో పాల్గొనాలి" అని పిలుపునిచ్చారు.సభలో పలువురు నేతలు మాట్లాడుతూ బీసీలు ఐక్యంగా నిలిస్తేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు దీక్ష విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, నియోజవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప, నియోజకవర్గ యువజన అధ్యక్షులు పాలాది శ్రీనివాస్, నీయోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్, నియోజకవర్గ కోశాధికారి జమాల్పూర్ చందూలాల్, పట్టణ అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గౌడ్, లీగల్ సెల్ ఇంచార్జి చీపిరి చంద్రశేఖర్, మరియు నియోజవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, నియోజవర్గ ప్రచార కార్యదర్శి మమత, సహాయ కార్యదర్శి ఏలూరు వసంత, పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు బాలమణి, ఫరూక్నగర్ మండలం మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ, జిల్లేడు చౌదర్ గూడా మహిళ మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్, కొందరు మహిళ మండల అధ్యక్షురాలు అనిత, నందిగామ మహిళా మండల అధ్యక్షురాలు జ్యోతి, పరిజ్ఞానం మండలం మహిళా ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్, ఫరూక్నగర్ మండలం మహిళా కార్యదర్శి సునీత రాజ్, ఫరూక్నగర్ మండల అధ్యక్షులు షాబాద్ రవి, చౌదర్ గూడా మండల అధ్యక్షులు బోయ చెన్నయ్య, కొందుర్గ్ మండల అధ్యక్షులు రమేష్, నందిగామ మండల అధ్యక్షులు మహేందర్, మరియు లింగం, అమృతం దామోదర్, షాబాద్ శంకరయ్య, లావణ్య అశోక్, అంజయ్య, రమేష్ గౌడ్బ్, బోయ అశోక్, రవిశంకర్, శివకుమార్, శ్రీకాంత్, అలాగే అనేక మంది మండల అధ్యక్షులు, మహిళా నాయకులు, బీసీ సేన కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.సమావేశం అంతటా "బీసీల ఐక్యతే శక్తి – బీసీలకే రాజ్యాధికారం" అన్న నినాదాలు మారుమ్రోగాయి..

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ





### - అమావాస్య సందర్భంగా దేవాలయంలో హెూమం, గోపూజలో పాల్గొన్న భక్తులు

### భక్తులకు అన్నదానం చేసిన కారుకొండ లతా శివకుమార్ దంపతులు

షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం పొలాల అమావాస్యని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణానికి చెందిన కారుకొండ లత శివకుమార్ తమ కుమార్తె శృతి జన్మదినం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన శివకుమార్, లతా, శృతి లను దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపి పూలమాలతో సన్మానించారు. అదేవిధంగా కోస్గి గ్రామానికి చెందిన పద్మా, రాములు 1111 రూపాయలు, పట్టణానికి చెందిన ప్రభావతి 501, సునీత బాలస్వామి 501 విరాళం అందజేశారు. గతేడాది వినాయక నిమజ్జనం రోజు లడ్డును వేలంపాటలో సొంతం చేసుకున్న బూర్గుల సుగుణ ఈరోజు 20,100 రూపాయలను దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా అన్నదానానికి, దేవాలయాభివృద్ధికి సహకరిస్తున్న దాతలను మాజీ సర్పంచ్ పులుమామిడి శ్రీశైలం గౌడ్ పూలదండలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, యంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, శంకర్ గౌడ్, క్యూసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# మహిళా అభ్యున్నతే ధ్యేయం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### మైనార్టీ వర్గాలకు కుట్టు మిషన్ల పంపిణి



మహిళల అభ్యున్నతికి సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ క్రిస్టియన్ అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన అల్పసంఖ్యాక క్రిస్టియన్ మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఆర్థికంగా వెసులుబాటు కనిపించే విధంగా అన్ని కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, అదేవిధంగా ఆర్టీసీ బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళలకు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ తదితర వెసులుబాటులను ప్రభుత్వం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళలకు అందజేస్తుందని పేర్కొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### షాద్ నగర్ విద్యార్థి సేన

### పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### షాద్ నగర్ డివిజన్లో విద్యార్థులతో కలిసి విద్యార్థి సేన భారీ ర్యాలీ

### విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు టికే శివప్రసాద్





పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ (దాదాపుగా 8000 కోట్ల రూపాయల) బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేడు విద్యార్థి సేన ఆధ్వర్యంలో షాద్ నగర్ ముఖ్య కూడలిలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింద. ఈ సందర్భంగా విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు డీకే శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల పోరాటాల ద్వారా మరియు విద్యార్థుల ప్రాణత్యాగాల ద్వారా ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నాయి అని మండిపడ్డారు. అదేవిధంగా సమాజంలో ఏ రంగం అభివృద్ధి కావాలన్నా దానికి మూల కారణం విద్యారంగం అలాంటి విద్యా రంగాన్ని ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తా ఉన్నది. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి గెలిపించుకుంటే, ఈ ప్రభుత్వం కూడా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తా ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా 19 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులతో చెలగాటం ఆడుతుంది ఈ ప్రభుత్వం. ఇప్పటికైనా గౌ" ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలనే గొప్ప ఆలోచనతోటి ముందుకు రావాలని ఇవాళ విద్యార్థి సేన డిమాండ్ చేస్తా ఉన్నది. విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీ యజమాన్యాల దగ్గరనే ఉన్నందున, డిగ్రీ బీటెక్ తదితర కోర్సుల్లో చదివినటువంటి విద్యార్థులు, పై చదువుల కోసం విద్యార్థులు వెళ్లాలంటే కాలేజీ యజమాన్యాలు ఫీజు మొత్తం కట్టాల్సిందే అని చెప్పేయడం జరుగుతుంది. అటు విద్యార్థులు పై చదువులు చదువుకోలేక, ఇటు చదివిన సర్టిఫికేట్ కాలేజీ యజమాన్యాలు ఇవ్వక ఎలాంటి ఉద్యోగాలు లేక సతమతమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మధ్యన కాలేజీల యజమాన్యాల మధ్యన విద్యార్థుల జీవితాలు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది తెలంగాణ రాష్ట్రంలో, కాబట్టి ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆలోచించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ దాదాపు 8 వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో విద్యార్థుల ఆవేశాన్ని ఆక్రోసాన్ని చూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన షాద్ నగర్ డివిజన్ కోఆర్డినేటర్ నర్సింహ ముదిరాజ్, మరియు పరమేష్ రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ రిషభ్జైన్, మహేష్,రమేష్,వెంకట్ శ్రీను మరియు విద్యార్థి సేన నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలమూరు బిడ్డ సురవరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### సురవరం మృతి పట్ల దిగ్భ్రాంతి



పాలమూరు ఉద్యమ బిడ్డ, కమ్యూనిస్టు నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి రాష్ట్రానికి తీరనిలోటు అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సంతపం వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుంచే సామాజిక, రాజకీయ ఉద్యమాలపై ఆసక్తి కనబరిచారనీ విద్యార్థి దశలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సీపీఐలో చేరారనీ, ఆయన సీపీఐలో చాలా ఏళ్లు చురుకుగా పనిచేశారనీ క్రమంగా కీలక నేతగా ఎదిగారన్నారు. సుదీర్ఘ కాలం పాటు సీపీఐలో పలు హెూదాల్లో పని చేసిన సురవరం.. 2012లో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారనీ ఈ పదవిలో ఉన్నంతకాలం ప్రజా ఉద్యమాల బలోపేతానికి కృషి చేయడమే కాకుండా.. కార్మిక సంఘాల పోరాటాల్లో ముందు వరుసలో నడిచి, సమస్యల పరిష్కారం కోసం అప్పటి ప్రభుత్వాలను నిలదీశారనీ గుర్తు చేశారు. వామపక్ష శక్తులను ఏకం చేయడానికి కృషి చేశారనీ 1998, 1999 సంవత్సరాల్లో సురవరం సుధాకర్ రెడ్డి మానవ వనరుల అభివృద్ధి కమిటీ కింద పనిచేసే ఔషధ ధర నియంత్రణ ఉప కమిటీలో సభ్యునిగా ఉన్నారనీ అదే సమయంలో ఆయన ప్రభుత్వానికి చెందిన అనేక సలహా బృందాలలో కూడా కీలక పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలో ఏర్పాటైన సలహా కార్యవర్గంలో తన అనుభవాన్ని పంచుకున్నారనీ సురవరం సుధాకర్ రెడ్డి మరణంతో కమ్యూనిస్టులు తీవ్ర విషాదంలో మునిగిపోయారనీ ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలుపున్నట్టు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.

# "సురవరం" పోరాట స్ఫూర్తి, నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకం

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

### కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దిగ్భ్రాంతికరం




సీపీఐ అగ్ర నాయకులు, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నేత చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయన మరణం తెలంగాణ రాజకీయాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని చెప్పారు. సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని ప్రజల కోసం, పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారనీ నల్లగొండ పార్లమెంటు సభ్యుడిగా ఆయన అందించిన సేవలు అపారమైనవని తెలిపారు. విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన నిలువుటద్దమని వెల్లడించారు. ఆయన పోరాట స్ఫూర్తి, నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. వారి కుటుంబానికి, మిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు

# ఎన్ని ఆటంకాలు వచ్చినా అధిగమించాం..!







## రూ.200 కోట్లతో కొందుర్గు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## ఏడాది లోపు ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశం

## పండగలా నిర్వహించిన నిర్మాణ తొలి పూజలు

## హాజరైన అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రముఖులు

ఆర్థికంగా ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికీ ప్రభుత్వం మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం కొందుర్గు మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పాఠశాల కాంట్రాక్టర్ రఘు, స్థానిక మండల విద్యాశాఖ అధికారి గాయత్రి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డి, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, యువ నేతలు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లేడు చౌదరిగూడ మండలం అధ్యక్షుడు రాజు, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప, బాలరాజ్ గౌడ్, మహమ్మద్ ఇబ్రహీం, జమృత్ ఖాన్, మధురపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, పినమోని శ్రీనివాస్, బచ్చలి నరేష్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పురోహితుల వేదమంత్రాల సాక్షిగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ తదితర నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రపంచంతో పోటీ పడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తయారు చేస్తామన్నారు. ఈ స్కూల్స్‌లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఇంగ్లీష్ మీడియం 12వ తరగతి వరకు బోధన అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పట్టుబట్టి మరి ఈ నియోజకవర్గంలో పాఠశాల శంకుస్థాపన కోసం తీసుకోవచ్చానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏడాదిలోపు పాఠశాల నిర్మాణం పూర్తి కావాలని కాంట్రాక్టర్ రఘును ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశించారు. కాంట్రాక్టర్ కు నాయకులు ప్రజలు మీడియా పూర్తిస్థాయిలో సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. కుల మతాలకు అతీతంగా ప్రత్యేక శ్రద్ధతో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నామని తెలిపారు. దాదాపు మొదటి విడతలు 50 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని మొట్టమొదట విడతలు తన నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో అభిమానంతో ప్రజెంట్ పాఠశాలను ఇచ్చారని గుర్తు చేశారు. గత పది ఏళ్లలో విద్యను నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు సరిగా బిల్లులు కూడా చెల్లించలేని దుస్థితిలో పెట్టడంతో విద్యా వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. **కొందుర్గు పై ప్రత్యేక శ్రద్ధ..** కొందుర్గు ఉమ్మడి మండలం పై తను ప్రత్యేక శ్రద్ధ పెట్టానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గత పాలకులు ఉమ్మడి మండలాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికే ఇక్కడ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తుండగా, నాలుగో లైన్ల రహదారి ఈ ఉమ్మడి మండలం నుండి షాద్ నగర్ వరకు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా త్వరలోనే నాలుగు విద్యుత్ సబ్స్టేషన్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతులమీదుగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడతామని వివరించారు. అదేవిధంగా ఎయిమ్స్ ఆసుపత్రి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆ దిశగా కూడా ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. అదేవిధంగా అత్యాధునిక స్టేడియం కూడా త్వరలోనే నిర్మాణం జరుగుతుందని తెలిపారు. గత పాలకులు ఉమ్మడి మండలాన్ని నిర్లక్ష్యం చేశారని గత ఎన్నికల్లో తనపై ఎంతో నమ్మకం పెట్టుకుని తనను గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉమ్మడి మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. **కొన్ని కుక్కలు మొరుగుతాయి.. పట్టించుకోకండి** అభివృద్ధి చేయడం చేతకాదు కానీ చేసే వారిపై కొన్ని కుక్కలు మొరుగుతాయని వాటి గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా అడిగిన ప్రశ్నలకు ఘటుగా స్పందించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ విషయంలో ప్రతిపక్షాలు హాలో నిలదీస్తున్నాయని స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయగా పనులు ప్రారంభం కావడంలేదని మీడియాపరంగా ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయని దీనికి మీ సమాధానం అని విలేఖరి ప్రశ్నించగా ఇలాంటి మంచి సమయంలో విమర్శలు చేయొద్దని అనుకుంటున్న కానీ కొన్ని కుక్కలు మొరుగుతాయని వాటికి తన అభివృద్ధి పనుల ద్వారానే సమాధానం చెబుతానని ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. **విమర్శలు పట్టించుకోము - అధ్యక్షుడు కృష్ణారెడ్డి** కాంగ్రెస్ పార్టీపై అభివృద్ధి విషయంలో కొందరు చేస్తున్న విమర్శలను పట్టించుకోమని మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి తొలి పూజ చేసిన సందర్భంగా ఆయన సభలో ఈ విధంగా స్పందించారు. కొందరు రాజకీయంగా కావాలని విమర్శిస్తున్నారని వాటిని పట్టించుకోబోమని తమకు మండలాన్ని ఎలా అభివృద్ధి చేయాలో తెలుసని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో తమ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరయ్యాక అడవిలాంటి ఈ ప్రదేశాన్ని అభివృద్ధిలోకి తీసుకోవడానికి ఎంతో కష్టం ఎదురైందని తనతోపాటు అక్రమ్, గోవర్ధన్ గౌడ్ మల్లేష్ మరికొందరు రాత్రింబవళ్లు కష్టపడి ఈ స్థలాన్ని చదును చేసి ముఖ్యమంత్రి శంకుస్థాపన కోసం సిద్ధం చేయాల్సి వచ్చిందని గత కష్టాలను నెమరు వేసుకున్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ నాయక్, వీర్లపల్లి అన్వర్ తదితరులు పాల్గొన్నారు..

---

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సీనియర్ పాత్రికేయుడు విద్యా వెంకట్‌ని పరామర్శించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సీనియర్ పాత్రికేయుడు విద్యా వెంకట్ కూకట్‌పల్లి రాందేవ్ రావు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారన విషయం తెలుసుకున్న జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, వేముల మహేష్, పులగం సుబ్బు శుక్రవారం హాస్పిటల్‌కు వెళ్లి వెంకట్ ని పరామర్శించారు. అనంతరం ఆస్పటల్ వైద్యులను కలుసుకొని విద్యా వెంకట్ కి మెరుగైన వైద్యం ఇవ్వాలని వారు త్వరగా కోలుకోవాలని కోరారు.

## కేటీఆర్ పాల్గొనే సమావేశాన్ని విజయవంతం చేయండి: రోజా దేవి రంగారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం లో ఈ నెల 24 వ తారీకున ఉదయం 10:00 గంటలకు మియాపూర్ నరేన్ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ యస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ సమావేశానికి సన్నాహకంగా మాధవరం నగర్ కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయం వివేకానందనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ రేపు జరగబోయే కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి డివిజన్లోని బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ప్రతి ఒక్కరు ఈ మీటింగ్ కి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పదిమంది పై కేసు నమోదు: ఎస్ఐ రవి చంద్రకుమార్



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, బిక్కవోలు):** పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించి హెల్మెట్,నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేకుండా లేకుండా బైక్ నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు.శనివారం బిక్కవోలు ఎస్ఐ వి రవిచంద్ర కుమార్ ఆధ్వర్యంలో బిక్కవోలు మండలం బలభద్రపురంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు.పదిమంది వ్యక్తులపై కేసు నమోదు చేసామని ఎస్ఐ చెప్పారు.హెల్మెట్ ధారణ ఆవశ్యకతపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు.ప్రతీ ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని ఎస్ఐ రవిచంద్ర కుమార్ హెచ్చరించారు.

## వైభవంగా శని అమావాస్య వేడుకలు హాజరైన రాష్ట్ర మంత్రి దామోదర్

### వైభవంగా జేష్టాదేవి-శనైశ్వర కళ్యాణం

### ఆలయంలో ప్రముఖుల సందడి

**జహీరాబాద్/తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్ట్ 23:** జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శని అమావాస్య వేడుకలు, శ్రావణమాసం ముగింపు ఉత్సవాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో ముగిశాయి. శని అమావాస్య వేడుకలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ వైదిక మంత్రోచ్చారణల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం శనైశ్వర స్వామిని దర్శించుకుని తైలాభిషేకం, శని మహా యజ్ఞంలో పాల్గొని పూర్ణాహుతి చేశారు. శని పూజ అనంతరం ఆలయంలో జ్యోతిర్లింగాలను దర్శించుకుని రుద్రాభిషేకం, మహా మంగళహారతి చేశారు. దత్తాత్రేయ స్వామి, పంచ వృక్షాలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. యజ్ఞం అనంతరం జ్యేష్టా దేవి సమేత శనైశ్వర స్వామి వారికి కళ్యాణం శాస్త్రోక్తం జరిగింది. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను జహీరాబాద్ కు చెందిన అల్లాడి జ్యోతిలక్ష్మి బక్కయ్య గుప్తా దంపతులు సమర్పించారు. కాగా ఉదయం 4:30 గంటలకు ఆలయ నిర్మాణ ధాత గాలి అనిల్ కుమార్ సుగంధ ద్రవ్యాలతో తైలాభిషేకం, మహా మంగళారతి నిర్వహించి భక్తులకు దర్శన అవకాశాన్ని కల్పించారు. **ఆలయంలో ప్రముఖుల సందడి :** శని అమావాస్య సందర్భంగా దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో వివిధ ప్రాంతాల భక్తులతో సందడి నెలకొంది. మెదక్ మాజీ



ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మఠం బిక్షపతి, నరోత్తం, జహీరాబాద్ డిఎస్పి సైదా, జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, రాయికోడ్, ఝరాసంగం, బీదర్ తదితర ప్రాంతాలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

## పార్టీ ప్రచారంలో ముందంజలో మొద్దులగూడెం కాంగ్రెస్

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలంలోని మొద్దులగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలు, పార్టీ కార్యక్రమాల ప్రచారంలో చురుకుగా పాల్గొంటూ ముందువరుసలో నిలుస్తోంది. పార్టీ చేపట్టిన 'ఇంటింటికి కాంగ్రెస్' కార్యక్రమం దీనికి ముఖ్య కారణంగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాలు నిజంగా పేదలకు అందుతున్నాయా లేదా అని తెలుసు కుంటున్నారు. అంతేకాకుండా, పథకాలు అందని వారి వివరాలను సేకరించి, వాటిని వారికి అందేలా చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన వల్ల ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకోవడం, వాటిని పరిష్కరించడానికి ప్రయత్నించడం సాధ్యమవుతోంది. **ప్రజలకు చేరువవుతున్న ప్రభుత్వ పథకాలు** కాంగ్రెస్ పార్టీ తమ ప్రచారంలో పలు కీలక పథకాలపై దృష్టి పెడుతోంది. ప్రజలకు పథకాల గురించి తెలియజేస్తున్నారు. ఈ ప్రచారం ద్వారా ప్రజలు తమకు ఏ పథకాలు వర్తిస్తాయో తెలుసుకుని, వాటిని సద్వినియోగం చేసుకునే అవకాశం లభిస్తుంది. ప్రతి గ్రామంలో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయడం వంటి పనులు దీనికి ఉదాహరణ. అలాగే, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి వాటి గురించి కూడా ప్రచారం చేస్తూ, అవసరమైన వారికి సహాయం అందేలా చూస్తున్నారు. ఈ సమగ్రమైన ప్రచార పద్ధతులు, ప్రజా సంక్షేమం పట్ల పార్టీకున్న నిబద్ధత మొద్దులగూడెం కాంగ్రెస్ పార్టీని స్థానికంగా బలోపేతం చేశాయి. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావడమే కాకుండా, వారిలో పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచడంలో కూడా ఈ కృషి ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఈ ప్రచార కార్యక్రమాలలో గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్






బాల శ్రీధర్, యూత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎస్.కె కాసిం, అనంతుల అయ్యప్ప, పార్టీ కార్యకర్తలు అభిమానులు విజయవంతం చేస్తున్నారు.

# ఇంజనీరింగ్ పట్టా అందుకున్న స్మృతి






**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 23:** జహీరాబాద్ పట్టణానికి చెందిన ఎన్నం స్మృతి ఇంజనీరింగ్ పట్టాను అందుకున్నారు. హైదరాబాద్ దుండిగల్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాల లో శనివారం నాడు జరిగిన స్నాతకోత్సవ సభలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మిలిటరీ ఉన్నత అధికారి శ్రీ అజయ్ మిశ్రా చేతుల మీదుగా ఈ పట్టాను అందుకున్నారు.జహీరాబాద్ పట్టణానికి చెందిన ఎన్నం స్మృతి కంప్యూటర్ సైన్స్ విభాగంలోని ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ లో నాలుగు సంవత్సరాల కోర్స్ ను పూర్తిచేసి డిస్టింక్షన్ లో ఉత్తీర్ణత సాధించారు. స్మృతి తండ్రి ఇరిగేషన్ శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తుండగా, ఆమె తల్లి మధుమాలా మాజీ మునిసిపల్ కౌన్సిలర్ గా పనిచేసారు. ఆమె తాతయ్య కీర్తి శేషులు ఎన్నం రామకృష్ణ భగవద్గీత ప్రభోదకులుగా జహీరాబాద్ ప్రాంత వాసులకు చిర పరిచితులే. ఈ సందర్భంగా ఎన్నం స్మృతిని కుటుంబ సభ్యులతో పాటు పట్టణ వాసులు పలువురు అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ క్రీడా స్థలాన్ని కాపాడిన నారాయణపురం ఎస్సీ కాలనీ వాసులు



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వరావుపేట మండలంలోని నారాయణపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన క్రీడామైదానాన్ని ఇతరులు ఆక్రమించుకోకుండా ఎస్సీ కాలనీ వాసులు కాపాడుకున్నారు. గ్రామంలో కొంతమంది అగ్రకుల నాయకుల వ్యక్తిగత ప్రయోజనాల కోసం భవనాలు నిర్మించే ప్రయత్నాన్ని గుర్తించిన నారాయణపురం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని అడ్డుకున్నారు. వారి పోరాటానికి మద్దతు తెలియజేసిన దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు ఈ సందర్భంగా గ్రామస్తులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాల క్రీడా మైదాన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తుల పరం కాకుండా ఉద్యమం చేస్తున్న ఆ గ్రామ ఆదివాసి దళిత విద్యార్థులకు అండగా నిలబడి న్యాయం జరిగే వరకూ తోడుగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## తండ్రీ కొడుకులతో ఆప్యాయంగా సిఎం



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి,పెద్దాపురం):** సిఎం చంద్రబాబు పెద్దాపురం పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,యువనేత మనోజ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.శనివారం పెద్దాపురంలో నల్లమిల్లి మనోజ్ రెడ్డిని సిఎం చంద్రబాబు ఆప్యాయత గా పలకరించడంతో తండ్రి రామకృష్ణారెడ్డి మనస్సులో ఉప్పొంగిన ఉత్సాహం కొట్టొచ్చినట్టు ఫోటోలో కనిపించింది.ఇక వివరాల్లోకి వెళితే పెద్దాపురం పర్యటనలో "అనపర్తి" నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహిస్తున్నావు పార్టీని నువ్వే చృసుకోవాలంటూ ఆప్యాయంగా పలకరించారు.దీంతో మూడు తరాలు(ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అనుకోని పరిస్థితుల్లో పార్టీ మారినా)టిడిపి తోనే అడుగులు వేయడం పట్ల అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాస్వామ్యానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ గొడ్డలి పెట్టు..!

**రాష్ట్ర గిరిజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ పి. రఘునాయక్**

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య**

**రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ తన చెప్పుచేతల్లో పెట్టుకున్న బీజేపీ**

**చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అమిత్ షా మనిషే**

**గుజరాత్ నుండి బహిష్కరించిన అమీషా చట్టాలు చేస్తున్నాడు సిగ్గుచేటు**

**బోగస్ ఓట్ల తయారీ కేంద్రం బిజెపి**

**ఈ ప్రధాని చాలా కాస్ట్లీ గురూ..**

ప్రజలందరికీ దేశానికి ఉపయోగపడే చట్టాలు చేయాల్సిన పార్లమెంట్.. చట్టపరమైన విధానాలను తప్పించుకునే దిశగా బిల్లులు తీసుకొస్తుందని, బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారాయని రాష్ట్ర గిరిజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ పి. రఘునాయక్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి సెల్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డిలు మీడియాతో మాట్లాడారు. గతంలో సుప్రీంకోర్టు ప్రస్తుత కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాను గుజరాత్ నుండి బహిష్కరించిందని, మత విద్వేషాలను రెచ్చగొడుతూ అల్లర్లకు కారణమవుతున్నారని గతంలో తీర్పు వెలువరించారని ఈ సందర్భంగా రఘునాయక్ గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తి నేడు చట్టసభల్లో చట్టాలను చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరిస్తున్నాడని రఘు ఘాటుగా స్పందించారు. ఓవైపు దొంగ ఓట్లకు కేంద్రమైన బిజెపి ప్రజాస్వామ్య విరుద్ధ చట్టాలను పార్లమెంటులో చేస్తుందని ఆరోపించారు. అవినీతి వంటి తీవ్రమైన నేరారోపణలతో 30 రోజుల పాటు కస్టడీలో ఉంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రిన్కైనా పదవిలో నుంచి తీసివేసే బిల్లును కేంద్రం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిందన్నారు. నేరం రుజువై ఐదేళ్ల పాటు శిక్షపడే అవకాశం ఉండే సెక్షన్లు ఉన్న కేసులో నిందితులు ఎవరైనా 30 రోజుల పాటు బెయిల్ లేకుండా జైలులో ఉంటే పదవి నుంచి తొలగించవచ్చని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు ఈ బిల్లు ఓ నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయటమే లక్ష్యంగా ఈ బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని ఖండించారు. వాస్తవానికి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య అని వివరించారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ గతంలో అమిత్ షా వద్ద అనేక శాఖలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేశారని వారిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం వల్ల ఓట్లు తయారీ కేంద్రంగా పరిస్థితులు మారాయని రఘునాయక్ చెప్పుకొచ్చారు. ఓట్లు జాబితాను పరిశీలిస్తే పోచోట 57 ఏళ్లు తండ్రికి ఉంటే 72 ఏళ్ల కుమారుడు ఉంటాడని పేర్కొన్నారు. వారణాసిలో ఓ బ్రహ్మచారికి ఏకంగా 43 మంది పిల్లలు ఉన్నారని అతనికి ఓట్లు కల్పించారని రఘునాయక్ పేర్కొన్నారు. **ప్రతిపక్షాలను అణచివేసే చర్య** ప్రతిపక్షాలను అణచివేసే చర్యల్లో భాగమే 130 రోజుల కస్టడీ బిల్లు అని రఘు నాయక్ తెలిపారు. బీజేపీయేతర పార్టీలు ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా అక్కడి ప్రభుత్వాలపై కక్షపూరితంగా వ్యవహరించేందుకు ఈ బిల్లు ఓ అస్త్రంలాంటిదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే క్రమంలోనూ నాయకులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చు అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ తన చెప్పుచేతల్లో పెట్టుకున్న బీజేపీ ఆర్ఎస్ఎస్ డైరెక్షన్లో ప్రతిపక్షాలను అధికారంలోకి రాకుండా అణచివేసే చర్యలను మొదలుపెట్టిందని రఘు ఆరోపించారు. **ఈ ప్రధాని చాలా కాస్ట్లీ గురూ..** భారత ప్రధాని నరేంద్ర మోడీ చాలా కాస్ట్లీ ప్రధానమంత్రి అని రఘునాయక్ విమర్శించారు. గత 11 ఏళ్లలో 140 లక్షల కోట్లు అప్పులు చేస్తే అందులో 1,846 కోట్లు కేవలం ఆయన విదేశీ పర్యటనలకే ఖర్చు అయ్యాయని ధ్వజమెత్తారు. 144 దేశాల పర్యటనలో భాగంగా ఇంత ప్రజల సొమ్ము అప్పనంగా పర్యటనల పేరిట ఖర్చు పెట్టారని విమర్శించారు. ప్రస్తుత సమాచారం ప్రకారం ప్రధాని మోడీచాలా కాస్ట్లీ దుస్తులను ధరిస్తారని ఒకసారి ధరించిన దుస్తులు మళ్లీ ధరించరని రఘునాయక్ వివరించారు. ఇంత కాస్ట్లీ ప్రధానిని భారతదేశ ప్రజలు మరెప్పుడూ చూడలేదని ఆరోపించారు. ఖరీదైన సూటుబూటును ధరించి వేలకోట్ల రూపాయలు విదేశీ పర్యటనలకు తగిలేస్తున్న భారత ప్రధాని చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తప్పుపడుతోందని అన్నారు. చాయ్ అమ్మినంత సులువుగా దేశాన్ని కూడా అమ్మేయగలరని ప్రధాని తీరు పట్ల విమర్శలు గుప్పించారు. ప్రశ్నించకపోతే ప్రజాస్వామ్యం నాశనం అవుతుందని రఘునాయక్ పేర్కొన్నారు.




## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా నిర్వహించిన విద్యార్థుల పట్టాభిషేక కార్యక్రమం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 23 తెలుగు వెలుగు:**వికారాబాద్ పరిధి ఎన్నెపల్లి శ్రీ చైతన్య స్కూల్లో నిర్వహించిన స్టూడెంట్స్ కేబినెట్ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు.హెడ్ బాయ్,విజయ్,హెడ్ గర్ల్,నేహా, స్పోర్ట్ కెప్టెన్, భార్గవ్,సి సి కెప్టెన్, జావళి గెలుపొందారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ జి ఎం పల్లె వెంకట్,ఏ సి ఓ స్వామి, ప్రిన్సిపాల్ శశికళ,వైస్ ప్రిన్సిపాల్ రాజేష్, డీన్ రమేష్,సి -ఇంచార్జ్ శివ ప్రసాద్,పి ఈ టీ బందయ్య, క్రాంతి విద్యార్థులను అభినందించారు.ద

## హజరత్ అమీనుల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

**కడప ఆగస్టు 23:-** ఆస్థాన- ఏ - మగ్గం ఇల్లాహి, కడప పెద్ద దర్గా అమీన్ పి ర్ దర్గా పదోవ పీఠాధిపతి హజరత్ క్వా జా సయ్యద్ షా అమీనుల్లా అమీన్ పీర్ సాహెబ్ ఉ రుస్ ఉత్సవాలు భాగంగా టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య పాల్గొని ప్రత్యేక ప్రార్థన చేశారు, ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కడప జిల్లాలో ఉన్న పెద్ద దర్గా యొక్క విశిష్టత ను మన తెలుగు రాష్ట్రాల లో కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఎంతో పేరు ఉందని కులమతాలు ఆ తీతంగా భారతదేశంలో పెద్ద దర్గా నిలుస్తుందని ఆయన అన్నారు, దర్గాను ఎప్పుడు సందర్శించిన తన మనసు ఎంత ప్రశాంతతకు గురి అవుతుంది ఆయన అన్నారు, భారత దేశ ప్రజలకు ప్రతి ఒక్కరికి దర్గా పీఠాధిపతి ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని దర్గాలో ప్రార్థన నిర్వహించారు, రాయల్ కరీం సేవా సమితి అధినేత అబ్దుల్ షేక్ రాయల్ కరీముల్లా, భక్తులు పాల్గొన్నారు,



# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం

**● అధ్యక్షుడు లయన్ శ్యామ్ రీజనల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్**

**రాయచోటి ఆగస్టు 23:-** నిన్న రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి (మం) వల్లూరువాండ్ల పల్లి వాస్తవ్యులు వల్లూరు రిషిక రెడ్డి రెండవ పుట్టిన రోజు సందర్భంగా తండ్రి వల్లూరు సంజీవ రెడ్డి,తల్లి శ్రావణి దంపతుల ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాతలు వల్లూరు సంజీవరెడ్డి,శ్రావణి దంపతులు మాట్లాడుతు మా కుమార్తె వల్లూరు రిషిక రెడ్డి రెండవ పుట్టిన రోజు సందర్భముగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, కోశాధికారి కె.మనోహర్ రాజు, లయన్ శ్రీనివాసులు రెడ్డి లయన్ శ్రీనివాసులు, వృద్ధాశ్రమం సిబ్బంది, దాత కుటుంబ సభ్యులు జయచంద్ర, మధుసూదన్ రెడ్డి ,లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు


## కడప రిమ్స్ ఆసుపత్రిలో మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం

**కడప రూరల్ ఆగస్టు 23:-** కడపలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు కడప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో నిర్మించబడిన మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి , అలాగే ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొని ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ప్రారంభం కావడం వల్ల ప్రజలకు మరింత నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కడప జిల్లాలో వైద్యరంగాన్ని మరింత అభివృద్ధి చేసి, సాధారణ ప్రజలకు సులభంగా వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది

**దేవనకొండ ఆగస్టు 23:-** సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది అని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. శనివారం కర్నూలు జిల్లా దేవనకొండ టిడిపి కార్యాలయ ఆవరణలో మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రవేశపెట్టిన కార్యకర్తల సంక్షేమనిది నుండి సభ్యత్వం నమోదు చేసుకొని, ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా అందించే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కరిడికొండ గ్రామానికి చెందిన మాదిగ వెంకటేష్ భార్య గౌతమి మరియు,కె వెంకటాపురం గ్రామానికి చెందిన తలారి గోఖారీ భార్య హరిత లకు మంజూరైన ప్రమాద బీమా ఒక్కొక్కరికి 5 లక్షలచొప్పున మొత్తం 10 లక్షలు రూపాయలు వారికి అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్కు మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడుకు బీమా తీసుకున్న కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉచిరప్ప, మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, రామరావు నాయుడు, మల్లికార్జున గౌడ్, రాజశేఖర్ గౌడ్, నాగరాజు గౌడ్, దేవేంద్ర గౌడ్, కరీడికొండ సర్పంచ్ హనుమంతు, గుడిమిరాళ్ల సర్పంచ్ శేశిరెడ్డి, కాకర్ల శాంతకుమార్, డి. ఉచిరప్ప, మరియు కరీడికొండ కె.వెంకటాపురం గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా జడ్జి



**కర్నూలు ఆగస్టు 23:-** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20 నుండి 24 వరకు దిగువ కోర్ట్ లలో వివిధ ఉద్యోగాల కొరకు జరుగుతున్న పరీక్ష కేంద్రాలను జిల్లా జడ్జి జి. కబర్థి పరిశీలించారు. శనివారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జరుగుచున్న పరీక్షలను ఉమ్మడి జిల్లాల ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి మరియు నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజా పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు యే విధమైన అసౌకర్యం మరియు ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బంది ని ఆదేశించారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



**రాయచోటి ఆగస్టు 23:-** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణ శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మరియు అధ్యాపకులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిగా, గురువుగా, పత్రికా సంపాదికుడిగా, రాజకీయ నాయకుడిగా, ప్రతి సందర్భంలో నమ్మిన సిద్ధాంతానికి నిలబడిన ప్రకాశంలోని పట్టుదల, నిర్భీతి ,నిష్కలంక వ్యక్తిత్వం భావితరాలకు ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు .ఉజ్వల దేశభక్తి, నిరూపమాన త్యాగ గుణం, అలుపెరగని కార్య దీక్ష ప్రకాశం పంతులను మహోన్నతునిగా మలిచాయని, యువతకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి .బాలాజీ , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ అధికారి కే.రెడ్డయ్య వివిధ విభాగాధిపతులు, మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి రక్తదానం అవసరం

● మంత్రి సూచనలతో రక్తదానం: గాజుల ఖాదర్ బాషా





**రాయచోటి ఆగస్టు 23:-** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు రాయచోటి. తాహ సిల్దార్ నరసింహ కుమార్ అధ్యక్షతన ప్రభుత్వ మదనపల్లె రక్త నిధి ఆసుపత్రి వైద్యులు హమీద్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి కుప్పం పరిశీలకులు గాజుల ఖాదర్బాషా హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ....రక్తం ఇవ్వడం వల్ల ఒకరికి ప్రాణ దానం చేసినట్టు అని తెలిపారు అన్ని దానాలలో కెల్లా రక్తదానం గొప్పదని తెలియపరిచారు రక్తదానం ఇవ్వడం వల్ల ఆరోగ్యం కూడా బాగుంటుందని చెప్పారు ఎవరైతే ప్రాణాపాయ స్థితిలో ఉంటారు వారికి రక్తం అవసరమైనప్పుడు రక్తం ఇచ్చిన దాతకు దేవుడిలా వచ్చి కాపాడావని వారి గుండెల్లో నుండి దీవెనలు ఇస్తారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఖాదర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మస్తాన్ తెలుగుదేశం పార్టీ నాయకులు రోఫా రఫీ మరియు ఇర్షాద్ రెవెన్యూ అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వెలకట్టలేనివి



**వేంపల్లె ఆగస్టు 23 :-** దేశ స్వాతంత్ర్యం కోసం తమ సరస్వాన్ని త్యాగం చేసిన సమరయోధుల త్యాగాలు వెలకట్టలేనివని ఉషా కిరణ్ ఉన్నత పాఠశాలకరస్పాండెంట్ బి.ఎస్. రమణారెడ్డి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రకాశం పంతులు ప్రముఖ పాత్ర వహించారని ఆయన అన్నారు. ఆయన పోరాట పటిమకు నిదర్శనంగా ఆంధ్ర కేసరి బిరుదు లభించిందని అన్నారు.నిజాయితీ, ధైర్యం, త్యాగం, పట్టుదలకు ఆయన మారుపేరని, పిల్లలు ఆయన జీవితాన్ని ఆదర్శవంతంగా తీసుకొని దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో అర్హులైన అందరికీ పెన్షన్లు: గాజుల ఖాదర్బాషా



**రాయచోటి ఆగస్టు 23:-** గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు అడ్డదారిలో పెన్షన్ ఇప్పిస్తామని సదరన్ సర్టిఫికెట్లు అధికారుల వద్ద ఇప్పించి ఎలాంటి వైకల్యం లేకుండానే పెన్షన్లు పొందుతున్నారని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు.శనివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. అర్హులైన పెన్షన్లు యధావిధిగా కొనసాగుతాయని దివ్యాంగులు ఎవరు ఈ విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు మరియు తాత్కాలిక సర్టిఫికెట్ల ద్వారా దివ్యాంగుల పెన్షన్ హెల్త్ పెన్షన్ పొందే వారికి కూడా ఎప్పటిలా నెలనెలా పెన్షన్ అందిస్తారని తెలియజేశారు చంద్రబాబు నాయుడు పేదల కోసమే బ్రతుకుతున్నారని తన జీవితం తన సర్వస్వం రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి నాయకులు పెన్షన్ల విషయంలో కూడా దివ్యాంగుల పెన్షన్ల తొలగింపు పై అసత్యపు ప్రచారాలు చేయడం మంచిది కాదని హితవు పలికారు అన్ని అవయవాలు బాగుండడం మనిషికి దేవుడిచ్చిన వరం అటువంటిది కొంతమంది వైసీపీ కార్యకర్తలు చెయ్యి ఉన్నా కూడా చెయ్యి లేదని సోషల్ మీడియాలో హల్చల్ చేస్తూ కూటమి ప్రభుత్వంపై తప్పుడు కుట్రలు కుయుక్తులతో ప్రజల మన్ననలు పొందలేరని వారికి హితవు పలికారు అర్హులైన అందరికీ యధావిధిగా పెన్షన్లు అందుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు పహిల్వాన్ ఫయాజ్ రోఫా ఇలాహి ఇలియాస్ అబూబకర్ తదితరులు పాల్గొన్నారు

# వేగవంతంగా ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






**కర్నూలు ఆగస్టు 23:-**వేగవంతంగా ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు.శనివారం గూడూరు మండలం నాగలాపురం గ్రామంలో ఉన్న హౌసింగ్ లే ఔట్ ను పరిశీలించి, లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హౌసింగ్ లే అవుట్ ను పరిశీలిస్తూ జయలక్ష్మి, శివయ్య అనే లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ళు వేగంగా నిర్మించుకోవాలని, అవసరం ఐతే బ్యాంక్ లతో మాట్లాడి రుణాలు ఇప్పించే విధంగా కూడా అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు.ఇళ్ల నిర్మాణాల పనులలో పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజనీర్, ఎంపిడిఓ లను ఆదేశించారు.లే ఔట్ లో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పథకం కింద రోడ్లు వేయించే విధంగా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీర్ ను ఆదేశించారు.అదే విధంగా త్రాగు నీటికి సంబంధించిన పైప్ లైన్ ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారిని ఆదేశించారు. అక్కడే ఇళ్ళ నిర్మాణం పూర్తయిన లబ్ధిదారుల ఇళ్ల కు వెళ్లి వారితో మాట్లాడారు. ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు కలెక్టర్ వారిని అభినందించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సర్పంచ్ నాయోమి, ఎంపిడిఓ మధులత, తహసిల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




**కర్నూలు ఆగస్టు 23:-** గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నాగలాపురం గ్రామ శివారు నుండి సుంకులమ్మ దేవాలయం వరకు "వర్షాకాల పరిశుభ్రత" అనే థీమ్ తో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం సుంకులమ్మ దేవాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆగస్టు మాసంలో"వర్షాకాల పరిశుభ్రత " థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. వర్షాకాలంలో డ్రెయిన్లు, కుంటలు, గుంతలు, అలాగే వాడి పడేసిన టైర్స్ లో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.వీటిని నివారించాలంటే ఖచ్చితంగా ఎప్పటికప్పుడు నీటిని తొలగించి, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయడం, ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో ప్రతిరోజూ ఇంటింటి నుండి చెత్త సేకరణ, డ్రైన్స్ క్లీన్ చేసుకోవడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పరిశుభ్రతకు సంబంధించి ఎన్ని కార్యక్రమాలు చేసినప్పటికీ కూడా ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు.అప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. తమ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత పాటించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రత కు అధికార యంత్రాంగం, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలందరూ మీ చుట్టుపక్కల ఇళ్ళు, వీధులన్నీ కూడా శుభ్రంగా ఉండేలా సహకరించాలన్నారు.పారిశుధ్య కార్మికులు ఉదయం పూట రోడ్డు శుభ్రం చేస్తారని, అయితే టీ, కాఫీలు తాగి ఎక్కడ అంటే అక్కడ కప్ లు పడి వేయడం ద్వారా మరల చెత్త చెదారంతో పరిసరాలు అపరిశు భ్రంగా మారుతాయన్నారు. అందు వల్ల ప్రజలు వీధుల్లో చెత్తను డస్ట్ బిన్ లలో వేయాలన్నారు.అలాగే ఇళ్ళలో కూడా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకొని, చెత్తను అందులో వేసి, పారిశుధ్య కార్మికులు వచ్చినపుడు ఇవ్వాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.ప్రతి 15 రోజులకు వాటర్ ట్యాంక్ లు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, పంచాయితీ కార్యదర్శులు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ లో నాగులాపురం గ్రామ పంచాయతీ 80 శాతం ప్రజల నుండి సానుకూల స్పందన పొందినందుకు కలెక్టర్ పంచాయతీ సిబ్బందికి అభినందనలు తెలియచేశారు.ఇదే విధంగా కొనసాగించాలని కలెక్టర్ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.గ్రామంలో ఎక్కడైనా సిసి రోడ్లు లేకపోతే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, స్ట్రీట్ లైట్స్ ఎక్కడైనా లేకుంటే వేయించాలని, త్రాగునీటి సమస్య ఏమైనా ఉంటే పరిష్కరించాలని, కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.కార్యక్రమం అనంతరం క్లాప్ మిత్రలకు కలెక్టర్ సన్మానం చేశారు.కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సర్పంచ్ నాయోమి, ఎంపిడిఓ మధులత, తహసీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం పంతులు స్ఫూర్తి ప్రదాత

● నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి ● ఘనంగా ఆంధ్ర కేసరి జయంతి ఉత్సవాలు

**కడప ఆగస్టు 23:-** స్వాతంత్ర్య సమర యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తి ప్రదాత అని, భవిష్యత్ తరాలకు ఆదర్శ ప్రాయులని నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి అన్నారు.శనివారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్ నందు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి... మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరుగుతోందని అన్నారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సమాజం కోసం అంకిత భావంతో పనిచేశారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్య మంత్రిగా పని చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో పుట్టి, కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకరని అన్నారు..ఆయన పేరు మీద రాజమండ్రిలో ప్రకాశం బ్యారేజ్ నిర్మించారని నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. ఆయన జ్ఞాపకార్థం ఒంగోలు జిల్లా కు ప్రకాశం అనే పేరు పెట్టడం జరిగిందన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో సైమన్ కమిషన్ భారతీయులపై కాల్పులు జరపగా, వారికి ఎదురుగా నిలిచి గుండెలు చూపిన ధీరుడు ప్రకాశం పంతులని అన్నారు. ప్రకాశం చూపించిన ధైర్య సాహసాలకు ఆంధ్ర కేసరి (ఆంధ్ర సింహం) అని బిరుదు ఇచ్చారన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా, న్యాయవాదిగా, రాజకీ యవేత్తగా, రచయితగా, సంపాదకీయునిగా రాణించి ఆంధ్ర రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ఎనలేని కీర్తి తీసుకొచ్చారని కొనియాడారు. 1922వ సంవత్సరంలో సహాయ నిరాకరణోద్యమ సమయంలో గుంటూరులో 30 వేల మంది కాంగ్రెస్ వాలంటీర్లతో ప్రదర్శనలు నిర్వహించారన్నారు. సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడు కూడా లేకపోవడంతో 3 ఫిబ్రవరి 1928వ సంవత్సరంలో సైమన్ కమిషన్ మద్రాస్ ను సందర్శించినప్పుడు ప్రకాశం " సైమన్ గో బ్యాక్" అనే నినాదం తో బహిష్కరణ చేసారన్నారు.టంగుటూరి ప్రకాశం పంతులు 23 ఆగస్టు 1872 వ సంవత్సరంలో మద్రాస్ ప్రెసిడెంట్ (ఇప్పటి ప్రకాశం జిల్లా) ఒంగోలు నగరంలోని వినోదయ రాయుని పాలెం అనే గ్రామంలో సుబ్బమ్మ, గోపాలకృష్ణయ్య అనే దంపతులకు జన్మించారని అన్నారు. చిన్నతనం నుంచే ప్రకాశం కి లాయర్ అవ్వాలని కోరిక ఉండేదని, టీచర్ హనుమంతరావు నాయుడు ప్రకాశాన్ని ఫీజు లేకుండా మెటీక్యులేషన్ లో చేర్పించారని అన్నారు. మంచి విద్య అందించడానికి టీచర్ హనుమంతరావు నాయుడు తనతో పాటు రాజమండ్రి కి తీసుకువెళ్లారని తర్వాత మద్రాసులో న్యాయ శాస్త్రం చదవటానికి వెళ్లడం జరిగిందని సెకండ్ గ్రేడ్ ప్లీడర్ అయ్యారన్నారు. కొన్ని రోజులు లాయర్ గా పనిచేసి రాజమండ్రి కి వెళ్లారని న్యాయవాద వృత్తిలో బాగా పేరు మరియు సంపదను సంపాదించారన్నారు. ప్రకాశం పంతులు జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు.తొలుత జ్యోతి ప్రజ్వలన కావించి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పిడి కిరణ్ కుమార్,స్టెప్ సీఈవో సాయి గ్రేస్, ఐసిడిఎస్ అధికారిని రమాదేవి,కలెక్టరేట్ సిబ్బంది,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలి



**రాజంపేట ఆగస్టు 23:-** చౌక దుకాణ డీలర్లు అందరూ లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరుకులను పంపిణీ చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన తెలిపారు. రాజంపేట పట్టణంలోని 7 వ చౌక దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు తిరిగి సాయంత్రం మూడు గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు రేషన్ సరుకులను కార్డుదారులకు అందించాలని చెప్పారు. అదేవిధంగా ప్రతి నెల 26వ తేదీ నుంచి నెలాఖరు వరకు 65 సంవత్సరాలు నిండిన వారందరికీ రేషన్ సరుకులను ఇంటింటికి తీసుకెళ్లి ఇవ్వాలని చెప్పారు. అలాకాకుండా కార్డుదారులను చౌక దుకాణాల చుట్టూ తిప్పించుకుంటూ రేషన్ సరుకులు ఇవ్వకపోతే అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తహసిల్దార్ పీరు మున్ని, చౌక దుకాణ డీలర్ జి సుగుణ, ఎన్ఫోర్స్మెంట్ డీటీ రవి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నిస్వార్థ రాజకీయ నేత సురవరం !

రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బింది.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు



సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్‌ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్‌ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్‌ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన దిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్‌ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

**అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి**

**తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా**

**అబద్ధమని చెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్**

**బెంగళూరు,ఆగస్ట్23:** ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**• ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు**



**ముంబై,ఆగస్ట్23:** మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్‌ప్లాజాలలో టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల కొనగోలును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పెరుగుతన్న కాలుష్యం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం కాలుష్యం తగ్గించే దిశగా చర్యలు మొదలుపెట్టింది. ఈ మేరకు ఎలాక్ట్రిక్ వాహనాలకు టోల్ మినాహాయింపు ప్రకటించింది. ఎలాక్ట్రిక్ కార్లు, బైకులకు టోల్ ఫ్రీ చేస్తూ..నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రజలు ఎలాక్ట్రిక్ వాహానాలను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతారని ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. దీనితో పాటు- రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న ఎలాక్ట్రిక్ వాహానాల కంపెనీలు ఏర్పాడుతాయని భావిస్తుంది. గతంలో ఢిల్లీలో వాహన కాలుష్యంతో ఏర్పడిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోనూ వాహన కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం టోల్ ట్యాక్స్‌లను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది.

# ప్రధాని మోడీపై తేజస్వీ అభ్యంతరకర పోస్ట్



**మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు**

న్యూఢిల్లీ,ఆగస్ట్ 23(ఆర్ఎన్ఎ):బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు- సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు- తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు- బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

# గిల్ రాకతో ఇది మరింత బలపడిన భారత్



టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు.శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో %ఖూా% 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.

# కొత్త ఫార్మాట్‌లో ప్రో కబడ్డీ

## గోల్డెన్ రైడ్ ద్వారా తేలనున్న ఫలితం



ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఆగస్ట్ 29న విశాఖపట్నం వేదికగా కబడ్డీ కూత మొదలవ్వనుంది. అయితే ఈసారి ప్రో కబడ్డీ సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేక్షకులను మరింత అలరించేలా లీగ్ ఫార్మాట్‌లో నిర్వాహకులు మార్పులు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు, మార్చిన నిబంధనలను ప్రొకబడ్డీ శుక్రవారం వెల్లడించింది. కొత్త రూల్స్ ప్రకారం.. ఇక నుంచి ప్రొకబడ్డీ లీగ్‌లో టై అనే మాటే వినబడదు. క్రికెట్‌లో సూపర్ ఓవర్ తరహాలో కబడ్డీలో గోల్డెన్ రైడ్ ద్వారా ఫలితం రాబట్టనున్నారు. గతంలోనూ ఈ రూల్‌ను ప్లే ఆఫ్స్ అమలు చేశారు. కానీ ఈ సారి లీగ్ దశ నుంచే గోల్డెన్ రైడ్ ద్వారా ఫలితం తేల్చనున్నారు. మ్యాచ్ టై అయితే గోల్డెన్ రైడ్ రూల్ అమల్లోకి వస్తుంది. ఫలితం తేల్చేందుకు ప్రతీ జట్టుకు ఐదు రైడ్ అవకాశాలను ఇస్తారు. అత్యధిక పాయింట్స్ సాధించిన జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఐదు రైడ్స్ ముగిసినా స్కోర్లు సమమైతే మళ్లీ గోల్డెన్ రైడ్ రూల్ అమలు చేస్తారు. ఇందులో ఇరు జట్లకు చెరో రైడ్ ఇస్తారు. ఏ జట్టు అయితే ముందు పాయింట్ సాధిస్తుందో ఆ జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఒక జట్టు మొదటి రైడ్‌లో పాయింట్ సాధిస్తే, ఆ జట్టే విజేత అవుతుంది. రెండో జట్టుకు రైడ్ అవకాశం ఇవ్వరు. మొదటి రైడ్‌లో పాయింట్లు రాని పక్షంలోనే.. రెండో జట్టుకు రైడ్ అవకాశం వస్తుంది. ఈ రైడ్స్‌లో కూడా ఫలితం తేలకపోతే, విజేతను టాస్ ద్వారా నిర్ణయిస్తారు. మ్యాచ్‌లో గెలిచిన జట్టుకు రెండు పాయింట్స్ లభిస్తాయి. ఈ సారి ప్లే ఆఫ్స్ సమరం భిన్నంగా ఉండనుంది. గతంలో నాలుగు జట్లు మాత్రమే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించేవి. కానీ ఈసారి 8 జట్లు ప్లే ఆఫ్స్ చేరనున్నాయి. మొత్తం 12 జట్లతో లీగ్ దశ ముగిసిన తర్వాత టాప్-8లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్ చేరుతాయి. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫయర్-1 ఆడుతాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడిన జట్టుకు క్వాలిఫయర్-2 రూపంలో మరో అవకాశం లభిస్తోంది. ఐదు, 8వ స్థానం సాధించిన జట్ల మధ్య, 6వ, 7వ స్థానంలో నిలిచి నిలిచిన జట్ల మధ్య ప్లే ఇన్ మ్యాచ్‌లు ఆడిస్తారు. ఈ రెండు మ్యాచ్‌ల్లో విజేతలు ఎలిమినేటర్-1 ఆడుతాయి. ఎలిమినేటర్ 1 విజేత ఎలిమినేటర్-2 అర్హత సాధిస్తాయి. 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లు మినీ క్వాలిఫయర్‌లో ఆడుతాయి. విజేత ఎలిమినేటర్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు ఎలిమినేటర్ -2 ఆడుతుంది. ఎలిమినేటర్-2 విజేత ఎలిమినేటర్ 3కి వస్తుంది. ఎలిమినేటర్ 3 విజేత క్వాలిఫయర్-2 ఆడుతుంది. క్వాలిఫయర్-2 విజేత ఫైనల్‌కు చేరుతుంది. విశాఖ పట్నం, జైపూర్, చెన్నై, ఢిల్లీ వేదికగా నాలుగు దశల్లో ఈ టోర్నీ జరగనుంది. లీగ్ దశలో మొత్తం 108 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రతీ మ్యాచ్ 18 మ్యాచ్‌లు ఆడుతుంది. ఈ సారి మొత్తం 12 జట్లు తలపడుతున్నాయి. హరియాణ స్టీలర్స్, దబంగ్ ఢిల్లీ, యూపీ యోధాస్, పట్నా పైరేట్స్, యు ముంబ, జైపూర్ పింక్ పాంథర్స్, తెలుగు టైటాన్స్, పుణెరి పల్టాన్, తమిళ్ తలైవాస్, బెంగాల్ వారియర్జ్, గుజరాత్ జెయింట్స్, బెంగళూరు బుల్స్.



# భారత సపోర్ట్ స్టాఫ్‌పై వేటు

## మసాజ్ థెరపిస్ట్ రాజీవ్ కుమార్ తొలగింపు

ఆసియా కప్ 2025 టోర్నీకి ముందు భారత సపోర్ట్ స్టాఫ్‌పై వేటు పడింది. గత 15 ఏళ్లుగా జట్టుకు సేవలు అందిస్తున్న మసాజ్ థెరపిస్ట్ రాజీవ్ కుమార్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) తప్పించింది. ఈ నిర్ణయం వెనుక గౌతం గంభీర్ ఉన్నాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ సారథ్యంలోనూ రాజీవ్ కుమార్ తన సేవలను జట్టుకు అందించాడు. అయితే ఈ నిర్ణయంపై బీసీసీఐ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. 'రాజీవ్‌కుమార్ కాంట్రాక్ట్‌ను పొడగించకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టీమ్‌మేనేజ్‌మెంట్ రికమెండ్ చేసిన ఓ మసాజర్‌ను బోర్డు నియమించింది.'అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. జట్టుతో పాటు ఎక్కువ కాలం పాటు కొనసాగిన సహాయక సిబ్బందితో ఆశించిన ఫలితాలు రావని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు గంభీర్ తనకు నచ్చిన మసాజర్‌ను జట్టులోకి తీసుకురావడానికి రాజీవ్‌ను తప్పించాడనే వాదన వినిపిస్తోంది. రాజీవ్‌కుమార్‌కు జట్టుతో మంచి అనుబంధం ఉంది. పేసర్లకు చాలా మద్దతుగా నిలిచాడని చెబుతారు. ఆటగాళ్లతో స్నేహపూర్వకంగా ఉంటాడని.. గతంలో షమీ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది.గతంలో అరున్ కనడే అనే మసాజ్ థెరపిస్ట్‌ను కూడా బీసీసీఐ పక్కన పెట్టింది. ఇక ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ను కూడా వెళ్లిపోవాలని సూచించినా మళ్లీ యూటర్న్ తీసుకొని అతనికి మరోసారి అవకాశం కల్పించారు.ప్రస్తుత భారత కోచింగ్, సపోర్ట్ స్టాఫ్ గౌతం గంభీర్(హెడ్ కోచ్), రియాన్ టెన్ డస్కటే(అసిస్టెంట్ కోచ్), సితాన్షు కోటక్(బ్యాటింగ్ కోచ్), మోర్నీ మోర్కెల్(బౌలింగ్ కోచ్), ఆడ్రియన్ లె రౌక్స్(స్ట్రెంగ్త్ అండ్ కండీషనింగ్ కోచ్), దిలీప్(ఫీల్డింగ్ కోచ్), రాఘవేంద్ర ద్వివేది(త్రో డౌన్ స్పెషలిస్ట్), ఉపాధ్యాయ(లాజిస్టిక్స్ మేనేజర్), హరి(వీడియో ఎనలిస్ట్)



# ఫ్యాన్ పేజ్‌లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఇష్టపడ్డా...

## భారత క్రికెటర్ రింకు సింగ్



భారత క్రికెటర్ రింకు సింగ్ ఇటీవల లోక్‌సభ ఎంపీ ప్రియా సరోజ్‌తో ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వీళ్ల పెళ్లి ఉండనుంది. అయితే రింకునేమో మైదానంలో సిక్స్‌లు బాదుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. మరోవైపు అతడి కాబోయే భార్య ప్రియా ప్రజల కోసం రాజకీయల్లోకి వచ్చి ఎంపీ అయ్యింది. 2022 ఐపీఎల్‌లో మ్యాచ్ సందర్భంగా ప్రియను తొలిసారి చూసినట్లు రింకూ తెలిపారు. మ్యాచ్ కోసం ప్రియ ముంబయికి వచ్చినప్పుడు ఓ ఫ్యాన్ పేజ్‌లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఆమెను ఇష్టపడినట్లు తెలిపాడు. అలా తనకు ఆమెపై ప్రేమ మొదలైందని వెల్లడించాడు. చూడగానే ఆమెనే తనకు సరైన భాగస్వామి అనిపించిందని, కానీ ఆ విషయం చెప్పడానికి ధైర్యం సరిపోలేదని అన్నాడు. కొన్ని రోజుల తర్వాత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలను ప్రియ లైక్ చేసినట్లు గుర్తించాడట. అప్పుడు ప్రియకు మెసేజ్ చేసినట్లు చెప్పాడు.ఇక అప్పటి నుంచి ఆమెతో రోజూ మాట్లాడేవాడని అన్నాడు. ఇరువురు ఫోన్లో ప్రతిరోజు మాట్లాడుకునేవాళ్లట. అలా కొంత కాలం తర్వాత పెళ్లి చేసుకోవాలనే ఆలోచనకు వచ్చినట్లు పేర్కొన్నాడు. అనంతరం ప్రియ ఎంపీ అయ్యారు. ఆమె ఎంపీ అయ్యాక కూడా తమ మధ్య ఉన్న ప్రేమలో మాత్రం మార్పు రాలేదని రింకూ తెలిపాడు.అయితే ఎంపీగా ఆమె ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేయడం, పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం, మరోవైపు తాను కూడా వరుస క్రికెట్ మ్యాచ్‌లతో బిజీగా ఉండడం వల్ల ఇద్దరికీ సరదాగా మాట్లాడుకోడానికి సమయం దొరికేది కాదని అన్నాడు. అందుకే రాత్రి వేళల్లోనే కాసేపు మాట్లాడుకుంటామని పేర్కొన్నాడు. అలాగే కెరీర్ పరంగా అవసరమైన సమయంలో సలహాలు, సూచనలు ఇచ్చిపుచ్చుకుంటామని రింకూ అన్నాడు.జూన్ 08న లఖ్‌నవూ సెంట్రమ్ హోటల్‌లో రింకూ- ప్రియా సరోజ్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ క్రికెటర్లు ప్రవీణ్ కుమార్, పీయూష్ చావ్లా, ఉత్తరప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్ ఆర్యన్ జుయల్ హాజరయ్యారు. అలాగే పలువురు రాజకీయ నేతలు కూడా వచ్చారు. అయితే ఈ వేడుకకు బాలీవుడ్ స్టార్ హీరో, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఓనర్ షారుక్ ఖాన్‌ను కూడా రింకూ ఆహ్వానించాడు. అయితే బిజీ షెడ్యూల్ కారణంగా షారుక్ ఎంగేజ్‌మెంట్ ఈవెంట్‌కు రాలేకపోయారని రింకూ వెల్లడించాడు. ప్రియా సరోజ్ ఉత్తర్‌ప్రదేశ్ మఛ్లీషహర్ నియోజకవర్గం ఎంపీగా ఉన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆమె తండ్రికి సుదీర్ఘమైన రాజకీయ నేపథ్యం ఉంది. పలుమార్లు ఎమ్మెల్యే, ఎంపీగా సేవలు అందించారు. 2022లో ఆమె తండ్రి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ప్రియా ప్రచారంలో చురుగ్గా పాల్గొని అందరి దృష్టిలోకి వచ్చారు.

# చైనీస్, జపానీస్, థాయ్ ఫుడ్ అలవాటు చేసింది సచినే...

## భారత మాజీ ఓపెనింగ్ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్



భారత క్రికెట్‌లో కొందరు ఆటగాళ్లు మైదానంలోనే కాదు, బయట కూడా గొప్ప ప్రభావం చూపించారు. ఒక తరానికి స్ఫూర్తి నింపిన వారిలో కొందరు స్టార్ ప్లేయర్స్ అగ్రస్థానం దక్కించుకున్నారు. లెజండరీ ప్లేయర్స్ ఆట చూసి బ్యాట్ పట్టినవారు ఎంతమందో. ఇక వీరేంద్ర సెహ్వాగ్ కూడా అలానే వచ్చారట. ఇక ఇటీవల అతను ఓ ఇంటర్వ్యూలో చెప్పిన ఓ విషయమైతే ఇప్పుడు ఫ్యాన్స్‌లో చర్చనీయాంశమైంది. కొన్ని విషయాలు ఒక స్టార్ క్రికెటర్ చెప్పకపోతే తెలిసేది కాదని అన్నాడు. వీరేంద్ర సెహ్వాగ్‌కి భారత క్రికెట్‌లో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఓపెనింగ్ బ్యాటర్‌గా అతని రాక, అటాక్ స్టైల్‌తో మ్యాచ్ ఫ్లో ను మార్చేశాడు. 1999లో టీమ్ఇండియా తరఫున వన్డే డెబ్యూ చేసిన సెహ్వాగ్ 2001లో టెస్ట్ క్రికెట్‌లోనూ అరంగేట్రం చేశారు. చాలా తక్కువ సమయంలోనే అత్యుత్తమ ఓపెనర్ అని పిలిపించుకునే స్థాయికి చేరుకున్నాడు. సెహ్వాగ్‌కి ప్రత్యేకత ఏమిటంటే తొలి బంతి నుంచే బౌలర్లపై దాడి చేయడం. టెస్ట్‌ల్లో కూడా అదే స్టైల్‌ను కొనసాగించి, మూడు ట్రిపుల్ సెంచరీలు సాధించిన రేర్ అచీవ్‌మెంట్ ఆయనకే దక్కింది. 2008లో చెన్నైలో దక్షిణాఫ్రికా జట్టుపై చేసిన 319 పరుగులు ఇప్పటికీ అభిమానులకి గుర్తుంటాయి. వన్డేల్లో రికార్డులు మరింత ప్రత్యేకం. 2011లో ఇండోర్‌లో వెస్టిండీస్‌పై 219 పరుగులు చేసి, వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కి కెప్టెన్‌గా వ్యవహరించి, తన అగ్రెసివ్ శైలి చూపించాడు. 2015లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించే వరకు సెహ్వాగ్ భారత్ తరఫున 104 టెస్టులు, 251 వన్డేలు ఆడాడు. మొత్తం మీద సెహ్వాగ్ ఆట శైలి కొత్త తరానికి స్ఫూర్తిగా మారింది. "ఫియర్‌లెస్ బ్యాటర్" అంటే ముందుగా గుర్తుకొచ్చే పేరు సెహ్వాగ్‌దే. సెహ్వాగ్ ఎప్పుడూ సచిన్‌ను తన రోల్ మోడల్‌గా భావించేవారు. మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఆయన వద్ద నుంచి ఎన్నో నేర్చుకున్నానని చెబుతాడు. "సచిన్ దేవుడి లాంటి వ్యక్తి. నేను క్రికెట్ ఆడటానికి కారణం ఆయనే. 2001 నుంచి 2005 వరకూ ఆయన వెనకడుగు వెయ్యకపోతే నేనూ అడుగు వెయ్యలేదు. ఆయన చెప్పినట్టే నడిచాను. పబ్లిక్‌లో ఎలా ప్రవర్తించాలి, ఎలా మాట్లాడాలి, ఎలా తినాలి అన్నది సచిన్ దగ్గరే నేర్చుకున్నా" అని ఆయన చెప్పడం విశేషం. వన్డే క్రికెట్‌లో ఒక దశకంపాటు అభిమానులకు సచిన్ సెహ్వాగ్ ఓపెనింగ్ జోడీ ఫ్యాన్స్ కు కనులవిందుగా నిలిచింది. వేగంతో స్కోరు బోర్డ్‌ను ముందుకు పరుగుల పెట్టించిన ఈ జంట ఎన్నో రికార్డులు సాధించింది. వారి అనుబంధం కేవలం బ్యాటింగ్‌కే పరిమితం కాలేదు. ఒకసారి సచిన్, సెహ్వాగ్‌ను చైనీస్, జపనీస్, థాయ్ ఫుడ్ తినడానికి తీసుకెళ్లారని ఆయన స్వయంగా చెప్పారు. "ఆ సమయంలో ఆ వంటకాల గురించి నాకు ఏమాత్రం ఐడియా లేదు. కానీ సచిన్ మొదటిసారి తీసుకెళ్లి పరిచయం చేశారు. అప్పటి నుంచి ఆ అనుభవం నాకు గుర్తుండిపోయింది. నాకు తొలిసారి చైనీస్, జపనీస్, థాయ్ ఫుడ్ అలవాటు చేసింది ఆయనే" అని సెహ్వాగ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.

ఆదివారం,
24 ఆగస్టు 2025
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మెలోడీ కోసం మైసూరుకి?

ఆర్ఆర్ఆర్ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఎన్నో అంచనాలు పెట్టుకుని శంకర్ తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తే అది కాస్తా డిజాస్టర్ గా నిలిచింది. దీంతో తన ఆశలన్నింటినీ తన తర్వాతి సినిమాగా వస్తోన్న పెద్ది పైనే పెట్టుకున్నారు చరణ్. సుకుమార్ శిష్యుడు, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన ఈ పెద్ది సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే భారీ అంచనాలను ఏర్పరచుకుంది. పెద్దితో బుచ్చిబాబు భారీ ప్లాన్ విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం చరణ్ చాలా కష్టపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ది కోసం మేకోవర్ అవుతున్నారు చరణ్. సినిమాపై ఉన్న అంచనాలను ఏ మాత్రం తీసిపోకుండా ఈ సినిమాను రూపొందిస్తున్న బుచ్చిబాబు, ఈ మూవీతో నెక్ట్స్ లెవెల్ సక్సెస్ ను అందుకోవాలని ప్లాన్ చేశారు. పెద్ది ఫస్ట్ షాట్ కు సూపర్ రెస్పాన్స్ ఆల్రెడీ పెద్ది నుంచి ఫస్ట్ షాట్ రూపంలో ఓ చిన్న గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేయగా దానికి పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు వచ్చింది. ఈ సినిమా గురించి ఇప్పటికే చాలా మంది ప్రముఖులు ఎంతో గొప్పగా చెప్పారు. ఒక్క సిట్టింగ్ లోనే తాను సినిమాను ఓకే చేశానని కన్నడ స్టార్ హీరో పునీత్ రాజ్‌కుమార్ చెప్పగా, పెద్ది కథ తననెంతో ఎగ్జైట్ చేసిందని, ఆ ఎగ్జైట్మెంటే తనను ఈ సినిమా చేసేలా చేస్తుందని ఏఆర్ రెహమాన్ చెప్పారు.శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా షూటింగ్ కు సంబంధించి ఓ అప్డేట్ వినిపిస్తోంది. పెద్ది సినిమాలోని ఓ సాంగ్ ను మేకర్స్ మైసూరులో ప్లాన్ చేస్తున్నారని, ఆగస్ట్ 26 లేదా 27 నుంచి ఆ సాంగ్ ను తెరకెక్కించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఈ సాంగ్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ పై తెరకెక్కించనున్నారట. వీలైనంత త్వరగా సినిమాను పూర్తి చేసి, వచ్చే ఏడాది మార్చిలో పెద్దిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు బుచ్చిబాబు



# సస్పెన్స్ థ్రిల్లర్ 'త్రిశెంకినీ'



%ఎన్.బి.జె. ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎన్.బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా త్రిశెంకినీ. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ "మెగాస్టార్ బర్త్ డే సందర్భంగా త్రిశెంకినీ సినిమా టైటిల్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉంది.మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా"అని అన్నారు. నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఓ సరికొత్త మూవీ చేశామని తెలిపారు. నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ "ఈ చిత్రంలో జై జై మెగాస్టార్ అనే పాట రూపొందించాం. ఆ పాట మెగాభిమానులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చు. కాపీ రైట్ లేదు. మీ అందరి ఆశీర్వాదంతో మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాజేంద్రతో పాటు చిత్ర బృందం పాల్గొంది.



# రిజల్ట్ తో సంబంధం లేకుండా ఛాన్సులు

: కొంతమందికి ఎంత కష్టపడినా అవకాశాలు, సక్సెస్ అనేవి దరిచేరవు. కానీ కొంతమందికి మాత్రం కంటెంట్ తో సంబంధం లేకుండా ఛాన్సులు వస్తుంటాయి. అలాంటి వారిలో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా ఒకరు. మా నగరం సినిమాతో డైరెక్టర్ గా సక్సెస్ అయిన లోకేష్, కార్తీతో ఖైదీ సినిమా చేసి విపరీతమైన క్రేజ్ ను సంపాదించుకున్నారు. ఖైదీతో మంచి సక్సెస్ ఖైదీ సక్సెస్ చూసి ఏకంగా దళపతి విజయ్‌నే లోకేష్‌కు ఛాన్స్ ఇచ్చారు. విజయ్ తో మాస్టర్ సినిమా చేసి యావరేజ్ అనిపించుకున్న లోకేష్, ఈ సారి ఇంకాస్త పెద్ద ఛాన్సును కమల్ హాసన్ రూపంలో అందుకున్నారు. కమల్ తో లోకేష్ చేసిన విక్రమ్ సినిమా చాలా భారీ సక్సెస్ అవడంతో మరోసారి లోకేష్ ను నమ్మి విజయ్ అవకాశమిచ్చారు. ఈ సారి విజయ్ హీరోగా లియో సినిమా చేశారు లోకేష్. అంచనాలను కూల్చేసిన కూలీ భారీ అంచనాలతో వచ్చిన లియో కూడా మాస్టర్ లాగానే అనుకున్న స్థాయి కంటెంట్ ను అందించలేకపోయింది. అయినప్పటికీ లోకేష్ కు ఛాన్సులకేమీ కొదువలేదు. ఈ సారి ఏకంగా సూపర్ స్టార్ రజినీకాంత్ ను లైన్ లో పెట్టి భారీ స్టార్ క్యాస్టింగ్ తో కూలీ సినిమా చేశారు. రిలీజ్ కు ముందు భారీ అంచనాలున్న ఈ సినిమా కూడా రిలీజయ్యాక బాక్సాఫీస్ వద్ద బోల్తా పడింది. కూలీ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినప్పటికీ, ఆ సినిమాతో లోకేష్ పలు విమర్శలకు గురవుతున్నప్పటికీ ఆయన వరుస సినిమాలను లైన్ లో పెట్టారు. అందులో భాగంగానే కమల్ హాసన్, రజినీకాంత్ ఇద్దరితో ఓ మల్టీస్టారర్ ను ప్లాన్ చేస్తున్నారు లోకేష్. దాంతో పాటూ కార్తీతో ఖైదీ2 ఉండనే ఉంది. సూర్యతో రోలెక్స్ మరియు కమల్ హాసన్ తో విక్రమ్2, ఇవి కాకుండా బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తో ఓ సూపర్ హీరో ఫిల్మ్ ను కూడా లోకేష్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఇవి కాకుండా ఇండియన్ సినిమాలోని పలువురు స్టార్ హీరోలతో లోకేష్ సంప్రదింపులు జరుపుతున్నారని, టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కూడా లోకేష్ కు భారీ మొత్తంలో అడ్వాన్సులు ఇచ్చిందని అంటున్నారు. ఏదేమైనా గత రెండు సినిమాలుగా కంటెంట్ పరంగా చెప్పుకోదగ్గ సక్సెస్ లేకపోయినా స్టార్ హీరోలు మాత్రం లోకేష్ కు ఛాన్సులు ఇస్తూనే ఉన్నారు. మరి లోకేష్ అంతగా ఏం చెప్పి హీరోలను ఒప్పిస్తున్నారనేది తెలీదు.



# అనుష్క.. భలే ఛాన్సులే

తెలుగులో హీరోలతో సమానంగా స్టార్ ఇమేజ్, మార్కెట్ సంపాదించిన కథానాయికల్లో అనుష్క ఒకరు. అరుంధతి, రుద్రమదేవి, భాగమతి లాంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో ఆమె రేపిన సంచలనాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఐతే 'బాహుబలి' తర్వాత అనుష్క ఇంతకుముందులా రెగ్యులర్‌గా సినిమాలు చేయట్లేదు. కొన్నేళ్ల గ్యాప్ తర్వాత 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో పలకరించిన ఆమెకు మంచి విజయమే దక్కింది. కానీ మళ్లీ గ్యాప్ తప్పలేదు. ఇప్పుడు ఆమె నుంచి 'ఘాటి' అనే ఇంటెన్స్ మూవీ రాబోతోంది. విలక్షణ దర్శకుడు క్రిష్ డైరెక్ట్ చేసిన చిత్రమిది. ఈ సినిమా ఎప్పుడో ర్లావాల్సింది. ఆలస్యమై సెప్టెంబరు 5న ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ఐతే కొంచెం లేటైనప్పటికీ.. ఈ సినిమాకు మంచి టైమింగే కుదిరింది. 'మిరాయ్' లాంటి క్రేజీ మూవీతో పోటీ పడాల్సిన సినిమాకు కాస్తా సోలో డేట్ ఖరారైంది. సెప్టెంబరు 5కే అనుకున్న 'మిరాయ్' వాయిదా పడిపోయింది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నా.. ఈ సినిమా పోటీ నుంచి తప్పుకుందన్నది స్పష్టం. ముందు వారం రావాల్సిన మాస్ రాజా రవితేజ చిత్రం 'మాస్ జాతర' కూడా వాయిదా పడింది. ఇండిపెండెన్స్ డే వీకెండ్ చిత్రాలు వార్-2, కూలీ ఆల్రెడీ డౌన్ అయిపోయాయి. 'ఘాటి' వచ్చే సమయానికి బాక్సాఫీస్ ఖాళీగా ఉంటుంది. ఇంత అనుకూల వాతావరణం 'ఘాటి'కి బ్లాగా ప్లస్ అవుతుందనడంలో సందేహం లేదు. ట్రైలర్ చూస్తే 'ఘాటి' బలమైన కంటెంట్ ఉన్న సినిమాలాగే కనిపిస్తోంది. క్రిష్ దర్శకత్వ ప్రతిభకు, అనుష్క స్టార్ పవర్ తోడైతే.. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేయడానికి అవకాశముంది. మరి ఈ గోల్డెన్ ఛాన్స్‌ను 'ఘాటి' ఎంతమేర ఉపయోగించుకుంటుందో చూడాలి.



# బ్యూటీఫుల్ లవ్ సాంగ్

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలు మంచి అంచనాలు సృష్టించాయి. శుక్రవారం మేకర్స్ ఈ సిని మా నుండి డియర్ ఐరా సాంగ్‌ని రిలీజ్ చేశారు. లియాన్ జేమ్స్ డియర్ ఐరాని బ్యూటీఫుల్ లవ్ సాంగ్ గా కంపోజ్ చేశారు.శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ ఎమోషన్ని అద్భుతంగా చూపించాయి. లియోన్ జేమ్స్, కీర్తన వైద్యనాథన్ గాత్రాలు సాంగ్ ని మరింత లవ్లీగా మార్చాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా వుంది. ఈ పాటలో హీరో, హీరోయిన్‌లు నారా రోహిత్, వృతి వాఘాని అలరించారు. ఈ సాంగ్ ఇన్స్టంట్‌గా కనెక్ట్ అయి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోం ది. ఆగస్ట్ 27న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.